RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -365 పేజీలు - 08 వెల - 04/- గురువారం 4 డిసెంబర్ 2025



# దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ అడవులు

**బస్తర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్**

**12 మంది మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం**

**కాల్పుల్లో ముగ్గురు డీఆర్‌జీ జవాన్లు మృతి**

బస్తర్ **డిసెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**
ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. బీజాపూర్-దంతేవాడ అంతర్ జిల్లా సరిహద్దుల్లో జరిగిన ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు.



# ఆర్టీసీలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం

**అన్ని కమిటీల్లో దివ్యాంగులకు ఒకరికి అవకాశం**

**దివ్యాంగుల పెన్షన్ 6వేలకు పెంచిన ఘనత మాదే**

**రాష్ట్ర స్థాయిలో అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**



విజయవాడ,**డిసెంబర్ 3,ఆంధ్ర ప్రగతి** : ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఇకపై దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం తరఫున సీఎం.. 7 వరాలు ప్రకటించారు. స్థానిక సంస్థలు, కార్పొరేషన్లు, పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైజెస్‌లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధిని నామినేట్ చేస్తామని తెలిపారు. ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అందించినట్టుగానే దివ్యాంగులకు మళ్లీ ప్రారంభిస్తామని అన్నారు. శాప్ ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, టాలెంట్ డెవలప్‌మెంట్ స్కీములు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామన్నారు. దేశంలో ఎక్కడా కూడా పింఛన్లకు రూ.6 వేలు ఇచ్చే ప్రభుత్వం లేదని.. ఒక్క ఏపీలో మాత్రమే ఉందని చంద్రబాబు నాయుడు అన్నారు. రూ.3 వేల పింఛన్‌ను రూ.6వేలకు పెంచామని గుర్తుచేశారు. మిగతా 2లో...

# సంచార్ సాథీ యాప్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం

**విపక్షాల ఆందోళన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం**

**ప్రీ-ఇన్‌స్టలేషన్ తప్పనిసరి కాదని స్పష్టీకరణ**

**ఈ యాప్ ద్వారా ఫోన్‌లలోని వ్యక్తిగత గోప్యతకు భంగమన్న విపక్షాలు**

**డిసెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**
మొబైల్ ఫోన్‌లలో సంచార్ సాథీ యాప్ ప్రీ-ఇన్‌స్టలేషన్‌పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రతిపక్షాల నుంచి వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో, ఈ యాప్ ప్రీ-ఇన్‌స్టలేషన్ తప్పనిసరి కాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు ముందస్తు ఇన్‌స్టలేషన్ ఉత్తర్వును వెనక్కి తీసుకుంది.




కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో, అలాగే ఇప్పటికే ఉన్న పరికరాల్లో మిగతా 2లో...

# వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి

**అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టిన జైశంకర్**



**డిసెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**
నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరుదేశాలకు ప్రయోజనమన్న జైశంకర్ పశ్చిమ దేశాలలోని వలస వ్యతిరేక విధానాలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,మిగతా 2లో...




# విమానయాన రంగాన్ని కుదిపేసిన టెక్ గ్లిచ్..

**అమాడియస్ సాఫ్ట్‌వేర్ గ్లిచ్‌తో ఎయిర్‌పోర్టుల్లో జాప్యం**

**45 నిమిషాల పాటు నిలిచిపోయిన చెక్-ఇన్ సేవలు**

విమానయాన రంగానికి డిజిటల్ వెన్నెముక లాంటిది ఈ సాఫ్ట్‌వేర్
ఓ ప్రధాన విమానయాన సాఫ్ట్‌వేర్ సిస్టమ్‌లో కేవలం 45 నిమిషాల పాటు తలెత్తిన సాంకేతిక లోపం (గ్లిచ్) విమానాశ్రయాల్లో గందరగోళానికి దారితీసింది. చెక్-ఇన్ ప్రక్రియలు నెమ్మదించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం సిస్టమ్ స్థిరంగా ఉందని, విమానాలు షెడ్యూల్ ప్రకారమేమిగతా 2లో...

# అమరావతి పేరుతో రియల్ వ్యాపారం

**తొలివిడత భూములతో రాజధాని ఎక్కడ**

**అప్పుడే రెండో విడతలో భూసేకరణ ఎవరి కోసం**

**చంద్రబాబు తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ షర్మిల**




# గ్రామస్థాయి నుంచి అభివృద్ధి కమిటీలు

**అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి**

**జనసేన నేతల సమావేశంలో పవన్ దిశానిర్దేశం**

**మంగళగిరి,డిసెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**
జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు తమ పంచాయతీల నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు అభివృద్ధిలో భాగం కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో పవన్ సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడారు.మిగతా 2లో...



# కల్తీ మద్యం కేసు: జోగి రమేశ్‌కు 16 వరకు రిమాండ్

**ములకలచెరువు నకిలీ మద్యం కేసులో జోగి సోదరులను కోర్టుకు హాజరుపర్చిన పోలీసులు**

**రమేశ్‌కు 16 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు**

**నెల్లూరు జైలు నుంచి పీటీ వారెంట్‌పై తంబళ్లపల్లెకు తరలింపు**




# ప్రధాని మోదీతో రేవంత్, భట్టి భేటీ... గ్లోబల్ సమిట్‌కు ఆహ్వానం

**కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ భేటీ అయిన తెలంగాణ బృందం**

**మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీని కూడా సదస్సుకు ఆహ్వానిస్తున్న సర్కార్**

**డిసెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా వారు తాజాగా ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించతలపెట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు మిగతా 2లో...



# ఇక మహానగరంగా హైదరాబాద్

**జిహెచ్‌ఎంసిలో 27 మున్సిపాలిటీల విలీనం**

**మున్సిపల్ రికార్డులను స్వాధీనం**

**సిబ్బంది వివరాలు తెలియచేయాలని సూచనలు**

**జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రత్యేక ఆదేశాలు జారీ**



# రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి

**రైతన్నకు అండగా ఉండడమే మా విధానం**


**నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు**

**గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపి చూపాం**

**వైసిపి హయాంలో వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించారు**

**నల్లజర్లలో రైతన్నా మీకోసంలో సిఎం చంద్రబాబు**

కాకినాడ,**డిసెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కనుక రైతుల సమస్యలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. రైతన్నకు అండగా ఉంటామనేది మా మొదటి నినాదం అన్నారు.. నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.మిగతా 2లో...



## గ్రామస్థాయి నుంచి అభివృద్ధి కమిటీలు

(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రాంత అభివృద్ధిలో అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించేలా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకువెళ్దామన్నారు. జనసేన పార్టీ కమిటీల నిర్మాణంలో భాగంగామన్నారు. గ్రామ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించాలని, వారు గ్రామాభివృద్ధిలో భాగమయ్యేలా చేద్దామని తెలిపారు. అదే విధంగా మండల, అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల అభివృద్ధిపై ఆయా కమిటీలు దృష్టి కేంద్రీకరించేలా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకూ జనసేన పొందిన నామినేటెడ్ పదవుల వివరాలను పరిశీలించారు పవన్ కల్యాణ్. మిగిలిన పదవుల భర్తీపై పలు సూచనలు చేశారు. కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకు వెళ్లడంతోపాటు, పార్టీ కోసం చిత్తశుద్ధితో పని చేసినవారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలను అందించే దిశగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. పార్టీ కమిటీల నియామకంపై పవన్ పలు సూచనలు ఇచ్చారు. పవన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ స్థాయి నుంచి నియోజక వర్గ స్థాయి వరకూ పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలకు అయిదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలి. ఆ సభ్యులు స్థానికంగా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్ గా పిఠాపురంలో నియోజకవర్గ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటైంది.. ఆ కమిటీ పని తీరును మదింపు చేసి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలు రూపకల్పన చేయాలి. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలి. ఈ విభాగంలో 11 మంది వరకు సభ్యులను నియమించాలి. ఈ విభాగం ముందుకు వచ్చే అంశం ప్రాధాన్యం, తీవ్రతను బట్టి ముగ్గురు లేదా మొత్తం విభాగంలోని సభ్యులు చర్చించి పరిష్కరించాలని పార్టీ అధినేత పవన్ దిశానిర్దేశర చేశారు. ఇకపై ప్రతి కమిటీలో మహిళలకు స్థానం కల్పించాలని స్పష్టం చేశారు. అయిదుగురు సభ్యులు ఉండే కమిటీలో తప్పనిసరిగా ఒకరు, గరిష్ఠంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలి.. 11మంది సభ్యులు ఉండే కమిటీ ముగ్గురు వీర మహిళలకు స్థానం ఇస్తూ కమిటీలు ఉండాలని నిర్ణయించారు.

## దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ అడవులు

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై సమాచారం అందడంతో భద్రతా బలగాలు కూంబింగ్ ప్రారంభించాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ముగ్గురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరణించిన జవాన్లను హెడ్ కానిస్టేబుల్ మోను వాడారి, కానిస్టేబుల్ దుకారు గొండే, జవాన్ రమేష్ సోడిగా గుర్తించారు. గాయపడిన మరో ఇద్దరు సిబ్బందిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.ఘటనా స్థలం నుంచి ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, 303 రైఫిళ్లు వంటి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టుముట్టి, అదనపు బలగాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఈ ఆపరేషన్‌పై బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నందున పూర్తి వివరాలను వెల్లడించలేమని తెలిపారు.

## సంచార్ సాథీ యాప్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

పరికరాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలని టెలికమ్యూనికేషన్స్ విభాగం (డీవోటీ) నవంబర్ 28న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ నిర్ణయంపై ఇప్పుడు కేంద్రం వెనక్కి తగ్గింది.సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం సంచార్ సాథీ యాప్‌ను ముందస్తుగానే ఇన్‌స్టాల్ చేసి ఇవ్వాలన్న కేంద్రం ఆదేశాలు దుమారం రేపాయి. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడటమేనని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే, యాప్‌ను ఇన్‌స్టాల్ చేసినప్పటికీ, వినియోగదారులు తొలగించుకోవచ్చని, రిజిస్టర్ అయిన తర్వాతే అది పనిచేయడం ప్రారంభిస్తుందని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అయినప్పటికీ, ప్రతిపక్షాలు తమ ఆందోళనను కొనసాగించాయి. ఇదిలా ఉండగా, ఇప్పటికే 1.5 కోట్ల మందికి పైగా సంచార్ సాథీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు.

## వలసలపై ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆయా దేశాల సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందని, వారే నష్టపోతారని హెచ్చరించారు.చాలా సందర్భాల్లో వారే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభా ప్రవాహానికి అడ్డంకులు ఏర్పరచడం సరికాదని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఆయా దేశాల్లోని సంక్షోభానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే అన్నారు.గత రెండు దశాబ్దాలలో ఉద్దేశపూర్వకంగా, అన్నీ తెలిసే తమ వ్యాపారాలను వ్యూహాత్మకంగా విదేశాలకు విస్తరించాయని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఈ సమస్యకు స్వయంగా వారే పరిష్కార మార్గాలు చూపించాలని అన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరు దేశాలకు ప్రయోజనమని వారు గుర్తించాలని ఆయన అన్నారు. ప్రపంచం ఆధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ, నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుందని అన్నారు. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదని అన్నారు

## ప్రధాని మోదీతో రేవంత్, భట్టి భేటీ...

(మొదటి పేజీ తరువాయి)

హాజరు కావాలని ప్రధానిని వారు సాదరంగా ఆహ్వానించారు.

అంతకుముందు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఢిల్లీ పర్యటనలో భాగంగా మరికొందరు కేంద్ర మంత్రులను, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలిసి సదస్సుకు ఆహ్వానించనున్నారు.కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో కలిసిన రేవంత్ రెడ్డి, గ్లోబల్ సమిట్‌కు తప్పకుండా హాజరు కావాలని కోరారు. తెలంగాణ ప్రతిష్ఠను ప్రపంచానికి చాటేలా ఈ సదస్సును విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది.

## ఇకమహానరగంగా హైదరాబాద్

హైదరాబాద్,**డిసెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**:గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 27 మున్సిపాలిటీల విలీనం పక్రియ వేగవంతం అయింది. ఇప్పటికే ప్రభుత్వం పంపిన ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ప్రత్యేక ఆదేశాలను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ జారీ చేశారు. 27 మున్సిపాలిటీల్లో రికార్డులను స్వాధీనం చేసుకోవాలని డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చారు. జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లు రికార్డ్స్ స్వాధీనం చేసుకోవడంతో పాటు ప్రత్యేకంగా రికార్డ్స్ ప్రొఫార్మ రూపొందించాలని తెలిపారు. ఇక, 27 మున్సిపాలిటీల్లో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతల జాబితాను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ లో విలీనం అయ్యే 27 మున్సిపాలిటీలలో ఉన్న సిబ్బంది వివరాలను తక్షణమే అందించాలని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పూర్తి వివరాలు సమర్పించాల్సిందిగా లేఖ రాశారు. జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల పక్రియ వేగవంతం చేసేందుకు అత్యవసరంగా ఈ డేటాను కోరినట్లు కమిషనర్ లేఖలో స్పష్టం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

## విమానయాన రంగాన్ని కుదిపేసిన టెక్ గ్లిచ్..

(మొదటి పేజీ తరువాయి)

నడుస్తున్నాయని ఎయిర్ ఇండియా తర్వాత ధ్రువీకరించింది.విమానయాన పరిశ్రమలో విస్తృతంగా ఉపయోగించే 'అమాడియస్' అనే సాఫ్ట్‌వేర్‌లోనే ఈ సమస్య తలెత్తినట్లు విమానయాన సంస్థలు తెలిపాయి. ప్రపంచంలోని అతిపెద్ద ట్రావెల్-టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌లలో అమాడియస్ ఒకటి. టికెట్ బుకింగ్, చెక్-ఇన్, సీట్ల కేటాయింపు, బోర్డింగ్, డిపార్చర్ కంట్రోల్ వరకు అన్ని కీలక కార్యకలాపాలను నిర్వహించడానికి విమానయాన సంస్థలు దీనిపైనే ఆధారపడతాయి. ఇది విమానయాన సంస్థలకు ఒక డిజిటల్ వెన్నెముక లాంటిది.ప్రక్రియపై ప్రభావం పడుతుంది. ప్రస్తుతానికి సమస్య పరిష్కారమైనప్పటికీ, ఆధునిక విమాన ప్రయాణాలు ఇలాంటి సంక్లిష్ట టెక్నాలజీపై ఎంతగా ఆధారపడి ఉన్నాయో ఈ సంఘటన స్పష్టం చేస్తోంది.

# ఆర్టీసీలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి)

63లక్షల 50వేల మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే ఇళ్లకు వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని వివరించారు. దివ్యాంగులపై తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంట్ ఇదని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు కాబట్టే... అనేక రంగాల్లో రాణిస్తున్నారని చెప్పుకొచ్చారు.బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల్లో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ కేటాయిస్తామని వెల్లడించారు. బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజీతో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు, హాస్టల్స్‌లో చదివే దివ్యాంగ విద్యార్థులకు అదే చోట సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటు చేస్తామన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. 'ఏడాదికి రూ.6వేలకోట్లు పెన్షన్ రూపంలో అందిస్తున్నాం. బ్యాక్ లాగ్ పోస్టులకు స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ పొడిగిస్తున్నాం.ఎన్ని అడ్డంకులు ఉన్నా వైకల్యం అడ్డుకాదని ఇక్కడ ఉన్న కొంతమంది నిరూపించారు. అలాంటి ఆదర్శవంతులను అభినందించాలి. ఆశీర్వదించాలి. దృష్టి లోపం ఉన్నా కరుణా కుమారి పట్టుదలతో రాణించి అవార్డు సాధించారు. అంతర్జాతీయ ప్రపంచ కప్ క్రికెట్ 42 పరుగులు సాధించి భారత్‌కు కప్ అందించింది. ఆమె ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదివి ఈ స్థాయికి చేరిందంటే నేను గర్విస్తున్నా. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాలి. అజయ్ కుమార్ రెడ్డి అర్జున అవార్డు సాధించడం గొప్ప విషయం. కర్ణాటక తరపున ఆడిన దీపిక మన రాష్ట్రంలో పుట్టారు. కంటి చూపు పోయినా అధైర్య పడకుండా క్రికెట్‌లో, వంద మీటర్ల పరుగులో రాణించారు.నేడు మెగాడీఎస్సీ ద్వారా 2వేలకు పైగా పోస్టులను భర్తీ చేస్తున్నాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా బస్సు ప్రయాణం సదుపాయం కల్పిస్తున్నాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'విశాఖపట్నంలో నేషనల్ సెంటర్ ఫర్ డిజేబుల్ స్పోర్ట్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. కరుణ కుమారికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరపున రూ. 5లక్షలు, మరో రూ. 5 లక్షలు, అంధుల క్రికెట్ అసియేషన్ ఒక లక్షతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.15లక్షలు, ఇళ్లు కట్టిస్తున్నాం. అజయ్ కుమార్ రెడ్డికి ప్రభుత్వం తరపున రూ.2 లక్షలు, ఎసీఏ తరపున లక్ష ఇస్తున్నాం. దీపికకు రూ.10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఇంద్రధనస్సు రంగుల్లా మీ జీవితాలు బాగుండాలని, ఏడు వరాలు ఇస్తున్నాం. దివ్యాంగులు అందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో గెలుస్తారు.. ఓటమి చెందితే.. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ప్రాధాన్యత ఇస్తాం.ప్రజాసేవకు దివ్యాంగులు అన్ని విధాలా సమర్థులని చెప్పేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు ఇచ్చేలా దివ్యాంగులకు కూడా రూ.19 కోట్లు కేటాయించి రుణాలు ఇస్తాం. క్రీడల్లో రాణించేలా అన్ని విధాలా ప్రోత్సహిస్తాం. టిడ్కో ఇళ్లు ఎక్కడ ఇచ్చినా.. గ్రౌండ్ ఎ÷-లోర్‌లో ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. వినికిడి లోపం ఉన్న వారికి ప్రత్యేక డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తాం. రెసిడెన్షియల్ విద్యార్థులు ఎక్కడ ఉంటే అక్కడకు వచ్చి పెన్షన్ ఇచ్చే ఏర్పాటు చేస్తాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతితో సహా అన్ని జిల్లాల్లో విభిన్న ప్రతిభావంతుల కోసం ఒక భవనం ఏర్పాటు చేస్తాం. విభిన్న ప్రతిభావంతుల భవన్‌లో మీరు కార్యక్రమాలు చేసుకోవచ్చు. ప్రజా రాజధాని అమరావతిలో స్వేచ్ఛగా తిరిగేలా ఏర్పాట్లు చేస్తాం. మీకు అండగా, తోడుగా నేను ఉంటా.. మిమ్మలను ముందుకు నడిపిస్తా. ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లండి.. మిమ్మలను ఆదుకునే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఎంత బిజీగా ఉన్నా మీతో మమేకం అయ్యి, మీకు ధైర్యం చెప్పాలనే ఉద్దేశంతోనే ఈకార్యక్రమానికి వచ్చాను. 2019 నుంచ 2024 మధ్య ఎప్పుడైనా ఇలాంటి కార్యక్రమాలు చూశారా.. దివ్యాంగులకు సభ పెట్టారా అని అడుగుతున్నా. ఒక్క రూపాయి అయినా మీకు సాయం చేశారా ఆలోచన చేయండి. దివ్యాంగులపై కక్ష కట్టి దాడులు చేశారు తప్ప.. మిమ్మలను ఆదుకోలేదు. నేను మీకు అండగా ఉంటాను.. తప్పకుండా మీకు ప్రభుత్వం అన్ని విధాలా చేయూతను ఇస్తుంది' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.కార్యక్రమంలో సీఎంతో పాటు మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, పెద్దఎత్తున విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

# అమరావతి పేరుతో రియల్ వ్యాపారం

**చంద్రబాబు తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ షర్మిల**

విజయవాడ,**డిసెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**:మింగ మెతుకు లేదు..మీసాలకు సంపెంగ నూనెలా ఉంది ముఖ్యమంత్రి చంద్రబాబు గారి తీరు అని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. తొలి విడత సేకరించిన 54 వేల ఎకరాల్లో వరల్డ్ క్లాస్ నగరం అమరావతి ఎక్కడ అన్నారు. ఐకానిక్ సముదాయాల నిర్మాణాలేవి? రైతుల నుంచి తీసుకున్న 34 వేల ఎకరాల్లో 29 వేల మంది రైతులకు ఇచ్చిన హామీల సంగతేంటని ప్రశ్నించారు. 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఒక్క కిలోమీటర్ అయినా నిర్మాణం జరిగిందా అన్నారు. కళ్ళముందు సింగపూర్, జపాన్, డిల్లీ నగరాలు కనిపిస్తున్నట్లు, అమరావతి విశ్వనగరంలో ఇక భూములు లేనట్లు అప్పుడే రెండో విడత 16 వేల ఎకరాల భూ సేకరణ మొదలు పెడతారా ? ఇది రియల్ ఎస్టేట్ మాఫియా కాకుంటే మరేంటని నిలదీసారు. అదానీ,అంబానీ కి బాకీ పడ్డారని భూములు సేకరిస్తున్నారా అని నిలదీసారు. ముంబాయి ఛత్రపతి విమానాశ్రయం 1850 ఎకరాలు.. భోగాపురం 2200 ఎకరాలు. మరి అమరావతికి 5 వేల ఎకరాలు ఎందుకని అన్నారు. బీజింగ్,లండన్ లలో ఒలంపిక్స్ నిర్వహించే స్పోర్ట్స్ సిటీలు 150 ఎకరాల విస్తీర్ణమే. మరి అమరావతి స్పోర్ట్స్ సిటీకి 2500 ఎకరాలు ఎందుకు ? గడిచిన 11 ఏళ్లలో ఒక్క పరిశ్రమ రాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీల కోసం భూములు అంటే నమ్మశక్యమేనా ?రాజధాని భూములపై వెంటనే శ్వేతపత్రం ఇవ్వాలి. మలివిడత భూ సేకరణపై అనుమానాలను నివృత్తి చేయాలి. అఖిలపక్షాన్ని వెంటనే పిలవాలి. అమరావతి విశ్వనగరం అవ్వాలనేది మా ఆకాంక్ష. తొలివిడతలో సేకరించిన భూముల్లో రాజధాని కట్టకుండా మలి విడత భూములు ఇవ్వాలని, లేకుంటే మున్సిపాలిటీ అవుతుందని రైతులను బ్లాక్ మెయిల్ చేయడం దారుణం. ఇది భూములు ఇచ్చిన 29 వేల మంది రైతులను మోసం చేయడమే. రెండో విడత భూ సేకరణను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. రాజధానికి లక్ష కోట్ల అప్పులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అమరావతి నిర్మాణం కేంద్రం భాద్యత. రాజధాని విభజన హామీ. స్వయంగా కేంద్ర ఆర్థిక మంత్రి గారు రాష్ట్రానికి వస్తే, రాజధానికి సహాయం అడగాల్సిన పేరు శాలువాలు కప్పి, ఆహా ఓహో అని డప్పు కొడతారా ? అమరావతి పేరుతో చేసే అప్పులు జీవితాలలో తీరేవేనా అని సూటిగా ప్రశ్నించారు.

# కల్తీ మద్యం కేసు: జోగి రమేశ్‌కు 16 వరకు రిమాండ్

**ములకలచెరువు నకిలీ మద్యం కేసులో జోగి సోదరులను కోర్టుకు హాజరుపర్చిన పోలీసులు**

**రమేశ్‌కు 16 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు**

**నెల్లూరు జైలు నుంచి పీటీ వారెంట్‌పై తంబళ్లపల్లెకు తరలింపు**



విజయవాడ,**డిసెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**

నకిలీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన సోదరుడు జోగి రామును పోలీసులు తంబళ్లపల్లె కోర్టులో హాజరుపరిచారు. ములకలచెరువు నకిలీ మద్యం కేసుకు సంబంధించి విచారణ జరిపిన న్యాయమూర్తి, జోగి సోదరులిద్దరికీ ఈనెల 16వ తేదీ వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. ఇటీవల ఈ కేసులో జోగి రమేశ్‌ను ఏ-32గా, ఆయన సోదరుడు రామును ఏ-33గా చేర్చిన ఎక్సైజ్ పోలీసులు, తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టులో మెమో దాఖలు చేశారు. దీంతో కోర్టు పీటీ వారెంట్‌కు అనుమతినిచ్చింది. దీంతో ఇప్పటికే ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం కేసులో అరెస్టయి నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న జోగి సోదరులను, పీటీ వారెంట్‌పై భారీ భద్రత మధ్య తంబళ్లపల్లె కోర్టులో హాజరుపర్చారు. విచారణ అనంతరం న్యాయాధికారి ఉమర్ ఫరూక్ రిమాండ్ విధించడంతో, వారిని తిరిగి నెల్లూరు జైలుకు తరలించారు. ఈ సందర్భంగా జోగి రమేశ్‌ను కలిసేందుకు తంబళ్లపల్లె వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, మదనపల్లె వైసీపీ ఇన్‌చార్జి నిస్సార్ అహమ్మద్ కోర్టు వద్దకు చేరుకున్నారు. నిందితులతో మాట్లాడొద్దని పోలీసులు సూచించినా, కోర్టు నుంచి బయటకు వస్తున్న రమేశ్‌ను ఎమ్మెల్యే పలకరించారు.

# రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి

(మొదటి పేజీ తరువాయి)







తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో సీఎం చంద్రబాబు బుధరం పర్యటించారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా రైతులు, రైతు కుటుంబాలతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వ పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి.. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చాం.. అమలు చేస్తున్నాం. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపాం. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారకు కలుపుతాం. పెన్నా వరకూ తీసుకెళ్తాం. విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నా. ఛార్జీలను పెంచకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తాం అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఈ సదర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో వ్యవసాయం అస్తవ్యస్థం అయ్యిందని విమర్శలు చేశారు. వైసీపీ హయాంలో భూ రికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పశువులకు దాణా కూడా ఇవ్వలేదు. వైసీపీ అక్రమాలను అరికట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్‌లతో కూటమి కట్టి ఎన్నికలకు వెళ్లామని గుర్తుచేశారు. చరిత్రలో ఎప్పుడు లేనంతగా రికార్డు సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. 90 శాతం సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి ఆరు శాతం ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో ఖర్చులెక్కువ ఆదాయం తక్కువ. వ్యవసాయమే మన బలం.. ఈరంగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వ్యవసాయంలో జూదం వద్దు. సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం అయిపోతాయని భావించి ముందుకు వెళ్తే, నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలి. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్‌లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.. జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించాం. గంగా, కావేరి నదులను అనుసంధానం చేయాలని అప్పుడే నిర్ణయించాం. ఇప్పట్లో సాధ్యం కాదని, కనీసం మన రాష్ట్రంలో నదులను అనుసంధానం చేయాలని నిర్ణయించాం. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థితుల్లోనైనా తరలిస్తాం. భూమిని జలాశయంగా చేసి, భూగర్భ జలాలు పెంచితే నీటి సమస్య ఉండదు. నేను చాలా సమస్యలు పరిష్కరించగలను. రైతుల సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. గతంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారు. కరెంటు చార్జీలను పెంచబోం. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నాం. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తాం. ఏపీలో తాగడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంతరి అచ్చన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక






## నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

## దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి ఫరూక్.

- 1000 మంది దివ్యాంగులకు నూతన దుస్తుల పంపిణీ.
- కుట్టు మిషన్లు,చక్రాల కుర్చీలు,వినికిడి యంత్రాలు, చంక కర్రల పంపిణీ.
- దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు.
- ప్రత్యేక పాఠశాలల బాలలకు 300 నిత్యావసర వస్తువుల కిట్ల పంపిణీ.
- దీర్ఘకాలిక జబ్బుల దివ్యాంగులకు నెలవారీ మందులు, ఐఎంఏ ఉచిత ఆరోగ్య కార్డులు పంపిణీ.
- సహకారం అందజేసిన ఐఎంఏ నంద్యాల వైద్యులు, లయన్స్ క్లబ్ నంద్యాల సభ్యులు, పట్టణ ప్రముఖులు.








**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ డిసెంబర్ 03:**
బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని, స్థానిక ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్ నందు నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, ఐఎంఏ నంద్యాల,లయన్స్ క్లబ్ నంద్యాల సహకారంతో భారీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్యల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 1000 మంది దివ్యాంగులు నంద్యాల జిల్లా పలు ప్రాంతాల నుండి ఉత్సాహంతో వచ్చి పాల్గొన్నారు.

**ఐదు లక్షల రూపాయల విలువ చేసే సేవా కార్యక్రమాలు:**
1000 మందికి నూతన దుస్తుల,ఆరు కుట్టు మిషన్లు, 5 చక్రాల కుర్చీలు,5 వినికిడి యంత్రాలు,10 మందికి చంక కర్రలు, 11 మంది దివ్యాంగ విద్యార్థులకు 1500 చొప్పున ఉపకార వేతనాలు, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న 20 మంది దివ్యాంగులకు 20వేల రూపాయల విలువ చేసే నెలవారి మందులు, నంద్యాల పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆరు ప్రత్యేక పాఠశాలల బాలలకు 300 నిత్యావసర వస్తువుల కిట్లు , ఐఎంఏ ఉచిత ఆరోగ్య కార్డులు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వంలోకి రాగానే 3000 రూపాయల దివ్యాంగుల పెన్షన్ 6000కు పెంచడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిధులు అన్ని స్థాయిలలో ఐదు శాతం నిధులు దివ్యాంగుల సంక్షేమానికి ఖర్చు చేయవలసిన అవసరం ఉందని అన్నారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ద్వారా డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య దివ్యాంగుల కోసం పాతిక సంవత్సరాలుగా చేస్తున్న కృషి విశిష్టమైనదని ప్రశంసించారు. దివ్యాంగులకు ఇండ్లు ఇళ్ల స్థలాల కేటాయింపులో వారికి ప్రత్యేక కేటాయింపు చేస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, ప్రాజెక్ట్ టైగర్ ఫీల్డ్ డైరెక్టర్ విజయకుమార్,రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గోపాలకృష్ణ, వైస్ గవర్నర్ విరూపాక్ష రెడ్డి, మాజీ ఆంధ్ర ప్రదేశ్ లయన్స్ చైర్మన్ ఏవిఆర్ ప్రసాద్,ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ, రాష్ట్ర ఎన్నికల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి నాగ మహేష్,ప్రముఖ వైద్యులు సహదేవుడు, లక్ష్మీ సౌజన్య, నాగమణి,మాధవి, వసుధ, అరిఫా భాను,అరుణకుమారి,డాక్టర్ రవి కృష్ణ సతీమణి సునంద పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ దివ్యాంగుల సేవ విశ్వ మానవ సేవగా భావించాలని, మానవసేవే మాధవ సేవ అని , దివ్యాంగుల పట్ల జాలి పడడం కాకుండా వారు ఆత్మవిశ్వాసంతో స్వశక్తితో పైకి రావడానికి సమాజం తన వంతు చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగులు నిరుత్సాహపడకుండా ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని కోరారు.
నంద్యాల జిల్లా దివ్యాంగులసంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,అధ్యక్షులు ఎంపీ వి రమణయ్య మాట్లాడుతూదివ్యాంగుల సంక్షేమ సంఘం 365 రోజులు దివ్యాంగులకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడమే కాకుండా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ పర్యటన సందర్భంగా పలు ఉపకరణాలు అందజేస్తున్నామని, ప్రతినెలా దీర్ఘకాలిక జబ్బులతో బాధపడే దివ్యాంగులకు ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి, దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.ప్రభుత్వం ద్వారా అందవలసిన సహాయ సహకారాలు అందుకోవడానికి అవసరమైన సలహాలు సూచనలు కార్యాలయంలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సేవా కార్యక్రమాలకుసహకరించిన దాతలు: డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, డాక్టర్ మధుసూదనరావు, వెదుర్ల రామచంద్రరావు,డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ కల్పన, డాక్టర్ రాకేష్ రెడ్డి, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి,భవనాసి వాసు, నాగ మహేష్ ,డాక్టర్ పనీల్, వర్ధన్ శెట్టి రాజారాం, డాక్టర్ నర్మద, లాలి స్వామి, తోట శ్రీనివాస్ ,రామన్న, పోసిన సుబ్బారావు, రవి ప్రకాష్, సిరిగిరి రమేష్, డాక్టర్ తారకేశ్వర్ రెడ్డి, డాక్టర్ వినోద్, వెంకటేశ్వర్లు, డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ భార్గవర్ధన్ రెడ్డి, మహేశ్వరరెడ్డి ,డాక్టర్ విజయబాబు, డాక్టర్ పాండురంగారావు, కసెట్టి చంద్రశేఖర్ , కసెట్టి వేణుమాధవ్ ,శ్రీకాంత్, డాక్టర్ హరినాథ్ రెడ్డి ,పబ్బు తులసి కృష్ణ, డాక్టర్ భార్గవరెడ్డి , సిసింద్రీ ఆసుపత్రి డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, ఉదయానందా ఆసుపత్రి డాక్టర్ భార్గవరెడ్డి, కృష్ణమోహన్, మలేపాటి రాజశేఖర్, స్వామి రెడ్డి ,డాక్టర్ సోమశేఖర్ రెడ్డి ,డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ పెసల అశోక్ కుమార్, డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి, డాక్టర్ మహమ్మద్ రఫీ.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జోన్ చైర్మన్ నిజాముద్దీన్, అధ్యక్షులు సోమేశులు నాగరాజు , కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్,దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యదర్శి రామలింగం, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి ,వెంకటరావు, కార్యాలయ కార్యదర్శి ఆలా మధు,రామకృష్ణ,వెంకటరావు , హనీఫ్ ఖాన్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

**రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్ సి సి క్యాడేట్ల ప్రశంసనీయమైన సేవలు:**
కార్యక్రమ నిర్వహణలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్ సి సి క్యాడేట్ల సేవలు పలువురి ప్రశంసలు అందుకున్నాయి. మధ్యాహ్న భోజన వితరణఓంకార క్షేత్రంలోని శ్రీ కాశి నాయన ఆశ్రమం తరపున దివ్యాంగులకు భోజన వసతి కల్పించారు.

**ఆత్మీయ సత్కారాలు:**
కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు, దాతలకు నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున శాలువా జ్ఞాపికలతో ఆత్మీయ సత్కారం అందజేశారు.

---

# బోయ వాల్మీకులను ఎస్. టి. జాబితాలో చేర్చాలని పార్లమెంట్ లో గళమెత్తిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 03:**
ఆంధ్రప్రదేశ్ లోని బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం అనేది చాలా నిర్లక్ష్యానికి గురైన సమస్య అని బుధవారం లోక్ సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గలమెత్తారు.
లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మన శాసనాలు ఈ శక్తివంతమైన వేటగాళ్ళ గురించి, వారి ఏకైక వృత్తి వేట అని చెబుతున్నాయని,
మన శాసనాలు ఈ శక్తివంతమైన వేటగాళ్ల గురించి ప్రారంభమవుతాయని, వారి ఏకైక వృత్తి వేట, ఇప్పుడు అటవీ ఉత్పత్తులను, వ్యవసాయాన్ని సేకరించడం. వారు ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారన్నారు. ఈ వ్యక్తులను 1871లో క్రిమినల్ ట్రైబల్ చట్టంలో చేర్చారని మనకు గుర్తు చేయడానికి ఇది ఒక కారణమని, 1961లో, భారత డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ కూడా బోయా కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని పేర్కొన్నారని లోక్ సభ దృష్టికీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెచ్చారు.




2017లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శాసనసభ, మండలిలో కమిషన్ కూడా ఏర్పాటు చేసి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి ఏకగ్రీవంగా అసెంబ్లీ ఒక తీర్మానం ఆమోదించిందని ఆమె గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం బోయకులస్థులను ఎస్. టి జాబితాలో చేరుస్తామని వాగ్దానం చేసి, రాజకీయ లాభాల కోసం వాటిని ఉపయోగించుకొని, ఇది ఒక రాజకీయ జిమ్మిక్ చర్చ కూడా చేశారన్నారు. పొరుగున ఉన్న కర్ణాటక వంటి రాష్ట్రంలో బోయ వాల్మీకులు ఎస్టీ హోదాను కలిగి ఉన్నప్పుడు, ఇతర రాష్ట్రాలు, కొన్ని ప్రదేశాలు ఎస్సీ హోదాను పొందుతున్నాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎందుకు ఈ హోదాను పొందకూడదు? అని నిలధీశారు. ఎందుకంటే బోయలు చాలా వెనుకబడిన సమాజం, రోజువారీ జీవితంలో చాలాబాధపడుతున్నారన్నారు. స్పీకర్ మేడం నేను ప్రభుత్వాన్ని ఒక బిల్లును ప్రవేశపెట్టాలని, న్యాయం చేయాలని అభ్యర్థిస్తున్నాను, ఎందుకంటే ఇది రాజకీయపరమైనది కాదు, ఇది న్యాయం, రాజ్యాంగ సమానత్వం యొక్క విషయం. ఈ సమాజానికి దయచేసి న్యాయం చేయమని మంత్రిత్వ శాఖను, కేంద్ర ప్రభుత్వాన్ని నేను అభ్యర్థిస్తున్నాను అంటూ లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రసంగించారు.

---

# గ్యాస్ డెలివరీ బాయ్స్ బిల్లులో ఉన్న డబ్బు కంటే ఒక్క పైసా కూడా ఎక్కువ తీసుకోరాదు.


## జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్.

**ఆంధ్రప్రగతి నంద్యాల, డిసెంబర్ 03:**
జిల్లాలో గ్యాస్ డెలివరీ బాయ్స్ గ్యాస్ బిల్లులో ఉన్న డబ్బు కంటే ఒక పైసా కూడా ఎక్కువ తీసుకోరాదని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీ యజమానులతో జెసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలో వివిధ గ్యాస్ ఏజెన్సీలకు సంబంధించి గ్యాస్ డెలివరీ బాయిలు సిలిండర్ లు డోర్ డెలివరీ చేసినప్పుడు వినియోగదారుల నుంచి ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు రావడం జరిగిందన్నారు. డెలివరీ బాయ్ లు గ్యాస్ బిల్లు కంటే ఒక్క పైసా కూడా ఎక్కువ తీసుకోవడానికి వీలు లేదన్నారు. గ్యాస్ ఏజెన్సీలు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించి వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసేటట్లు చూడాలన్నారు. నిబంధనలు అతిక్రమించినట్లయితే గ్యాస్ ఏజెన్సీని సీజ్ చేసి తొలగించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల యజమానులు, సివిల్ సప్లై అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల నుండి రేణిగుంట వెళ్లే రైల్లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయండి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాలడిసెంబర్ 03:** నంద్యాల నుండి రేణిగుంట వెళ్లే రైలు ఉదయం 6 గంటలకు బయలుదేరితే మధ్యాహ్నం 12:30 గంటలకు అక్కడికి చేరుతుంది మరల మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి రాత్రి 8:30 నంద్యాల చేరుతుంది ఈ రైలు నంద్యాల నంద్యాల పరిసర ప్రాంతాల ప్రజలకు చాలా సౌకర్యంగా ఉంది కానీ దాదాపుగా ఏడు గంటలు ఈ ప్రయాణంలో ఒక్క మరుగుదొడ్డి కూడా లేకపోవడం వల్ల ప్రయాణికులందరూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మరి ముఖ్యంగా చిన్నపిల్లలు ,మహిళలు వృద్ధులు ,వికలాంగులు ఇంకా ఎక్కువ ఇబ్బంది పడుతున్నారు కావున వెంటనే మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని నంద్యాల డివిజన్ సంబంధిత రైల్వే అధికారికి వినతి పత్రం అందించడం జరిగింది దాంతోపాటు ఈ రైలు ప్రతిరోజు ఒకసారి మాత్రమే తిరుగుతుంది అవకాశం ఉంటే మరోసారి ఏర్పాటు చేయాలని వారికి వినతిపత్రం ద్వారా అందించడం జరిగింది సానుకూలంగా స్పందించినటువంటి అధికారి ఈ అంశాన్ని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# రేషన్ దారులకు పకడ్బందీగా రేషన్ పంపిణీ.!

**నాణ్యమైన బియ్యం తో పాటు చెక్కర, జొన్నలు, రాగులు అందజేత.**

**జనవరి నుంచి స్మార్ట్ కార్డులు ఉంటేనే రేషన్.**

**జిల్లా కేంద్రంలోని 5 రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన సిఎస్ డిటి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 03:** నంద్యాల జిల్లాలోని రేషన్ లబ్ధిదారులకు పకడ్బందీగా రేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పౌర సరఫరా జిల్లా కార్యాలయ సిఎస్ డి టి ప్రసాదరావు అన్నారు. బుధవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని 5 రేషన్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించి లబ్ధిదారులకు సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న రేషన్ లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యంతో పాటు చెక్కెర, జొన్నలు, రాగులు పంపిణీ చేస్తున్నామన్నారు. రేషన్ డీలర్లు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి 7:00 వరకు రేషన్ డీలర్లు తమ పరిధిలోని లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేస్తున్నారన్నారు. రేషన్ సరుకుల పంపిణీ విషయంలో ఎటువంటి తేడాలు వచ్చినా కఠిన చర్యలు తీసుకోవడానికి జిల్లా అధికారులు వెనుకాడరన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ పంపిణీ చేసే బాధ్యత రేషన్ డీలర్లదేనన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ కార్డులు ప్రతి లబ్ధిదారుడు త్వరగా తీసుకోవాలని, జనవరి నుంచి స్మార్ట్ కార్డులు ఉంటేనే రేషన్ పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.

# గ్రామాల్లో స్థూల నికర ఆదాయం పెంచడమే లక్ష్యం.



**ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 03:** గ్రామాల్లో స్థూల నికర ఆదాయం వచ్చే మూడు సంవత్సరాల్లో పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని బొల్లవరం గ్రామంలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో రైతులకు పలు సూచనలు చేశారు 2025బి 2026బి2027బి2028 సంవత్సరాల్లో పై విధానాన్ని మూడు సంవత్సరాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఐదు సూత్రాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఆహార ప్రాసెసింగ్, గ్రామాల్లో స్థూల నికర ఆదాయం పెంచడం దీంతోపాటు పశు పోషణ తదితర అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందన్నారు. రైతులకు ఇప్పటికే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద రైతుల ఖాతాల్లో రెండో విడత కూడా నగదు జమ చేయడం జరిగింది అన్నారు. సన్న చిన్న కారు రైతులకు బిందు సేద్యం ద్వారా 90% సబ్సిడీ ద్వారా బిందు సేద్యం పరికరాలు, ఎం ఎస్ పి ,ఎం ఐ ఎస్ ద్వారా రైతు పంటను కొనుగోలు చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ పైన పేర్కొన్న కార్యక్రమాన్ని నిర్వహించారు . బొల్లవరం జరిగిన కార్యక్రమంలో వీఆర్వో మాధవ్, గ్రామ వ్యవసాయ శాఖ అధికారిని మంజుల, పశుసంవర్ధక శాఖ గ్రామ అధికారిని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిప్యూటీ ఎంపీడీఓ అశ్విన్ కుమార్.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ డిసెంబర్ 03:** శిరివెళ్ళ మండల డిప్యూటీ ఎంపీడీఓ అశ్విన్ కుమార్ బుధవారం ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ ని మర్యాదపూర్వకంగా కలిశారు. శిరివెళ్ళమేజర్ పంచాయతీ ఈవోగా ఆళ్లగడ్డ మండల ఈ ఓ పి ఆర్ డి గా సమర్ధవంతంగా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విధులు నిర్వహిస్తున్న అశ్విన్ కుమార్ కు డిప్యూటీ ఎంపీడీఓగా ప్రభుత్వం పదోన్నతి కల్పించిన విషయం విధితమే.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అశ్విన్ కుమార్ ను శిరివెళ్ళ మండలానికి కేటాయించినందుకు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయాల పర్యవేక్షకులుగా డిప్యూటీ ఎంపీడీఓ గా మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించి మంచి పేరు సంపాదించుకొని ప్రజాభిమానాన్ని చూడగొనాలని అశ్విన్ కుమార్ కు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచించారు.


# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.


**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 03:** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని, ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన సేవలు రైతు సేవా కేంద్రాల ద్వారా సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం మీకోసం రైతన్న కార్యక్రమంలో భాగంగా నంద్యాల రూరల్ మండలంలోని పెద్దకొట్టాల గ్రామ రైతు సేవా కేంద్రంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రైతులతో కలిసి తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ నల్లజర్ల రైతు సేవ కేంద్రంలో మీకోసం రైతన్న వర్క్ షాప్ లో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించారు. తదనంతరం కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రబీ సీజన్‌కు సంబంధించిన ఈ-క్రాప్ నమోదు విధానం, ఎరువుల లభ్యత మరియు సరఫరా నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ప్రస్తావించిన సాగు సమస్యలు, భూ సంబంధిత ఇబ్బందులు, శాఖా సేవల ఆలస్యాలపై విపులంగా చర్చించి, అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలు ప్రారంభించారు. రైతుల విజ్ఞప్తి మేరకు యూరియా ఎరువు తక్షణ సరఫరా కోసం వెంటనే ఆదేశాలిచ్చారు. విత్తనాలు, ఎరువులు, ఇన్‌పుట్లు, సాగు రుణాలు, పంట బీమా వంటి అన్ని రంగాల్లో రైతులకు పూర్తి స్థాయి సహాయాన్ని అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం వల్ల వాటి పరిష్కారం వేగవంతం అవుతుందని, 'మీకోసం రైతన్న' వంటి కార్యక్రమాలు గ్రామీణ వ్యవసాయ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో పిఎసి చైర్మన్ పగిడాల ప్రేమనాథ్ రెడ్డి, సర్పంచ్ కె. వెంకట రమణ, ఎంపీటీసీ కాలే నాగేశ్వరరావు, వీర కుమార్ రెడ్డి, నాలి మధుసూదన్, నాలి రాజేష్, గ్రామ వ్యవసాయ అధికారి కె. మురళీ మోహన్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం - గ్రామ సభలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.









**ఆంధ్ర ప్రగతి నంద్యాలరూరల్ డిసెంబర్03:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నంద్యాల మండలం, పులిమిద్ది గ్రామంలో "రైతన్న మీకోసం – గ్రామ సభ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎండి. ఫరూక్ హాజరయ్యారు. వ్యవసాయ రంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త పథకాలు, పంటల సాగులో మెళకువలు, రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీలు మరియు వ్యవసాయానికి సంబంధించిన అనేక అంశాలపై రైతులతో చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. రైతుల సమస్యలను నేరుగా తెలుసుకోవడం జరిగిందని. కొత్త వ్యవసాయ పద్ధతులు మరియు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించామన్నారు. ప్రభుత్వ రాయితీలు మరియు సహాయక చర్యల గురించి రైతులకు వివరించడం జరిగిందని.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామంలో రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఫరూక్ తెలిపారు. ఈ గ్రామ సభ ద్వారా రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకుని, ప్రభుత్వం అందించే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతులకు ఎరువులను పంపిణీ చేశారు.ఈ గ్రామ సభలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఎమ్మార్వో శ్రీవాణి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, వ్యవసాయ శాఖ ఏవో ప్రసాద్, పులిమద్ది గ్రామ టిడిపి నాయకులు అమర్నాథ్ రెడ్డి, సర్పంచ్ రఘురాం రెడ్డి, క్లస్టర్ చంద్రారెడ్డి, పోలూరు జేయుడు, చాపరేవుల భూపాల్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వార్షిక ఆదాయ లక్ష్యాలను అధిగమించండి.

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబరు 03:** జిల్లాలో ప్రధాన ఆదాయ వనరులైన ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, రవాణా విభాగాలకు కేటాయించిన వార్షిక లక్ష్యాలను వంద శాతం అధిగమించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. బుధవారం నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఆదాయ వనరుల పెంపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్ సహా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఆదాయం తెచ్చిపెట్టే శాఖల్లో వనరుల వినియోగం, పర్యవేక్షణ, లక్ష్య సాధనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చేపట్టిన అంశాలపై తరచూ సమీక్షలు నిర్వహించి లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. ఎక్సైజ్ శాఖలో గత ఏప్రిల్ నుండి నవంబర్ మాసం వరకు నిర్ణయించిన 596.63 కోట్ల లక్ష్యాన్ని అధిగమించి 640.86 కోట్లు సాధించడమే కాకుండా 7.14 శాతం వృద్ధి రేటు నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలిన నెలల్లో కూడా ఈ వేగాన్ని కొనసాగించి ఆదాయం మరింత పెంచాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్‌కు సూచించారు. మైనింగ్ శాఖ పనితీరును పరిశీలించిన కలెక్టర్, వార్షిక లక్ష్యం 530 కోట్లు కాగా నవంబర్ వరకు కేవలం 143 కోట్లు మాత్రమే సాధించారని శాఖలో ఉన్న లోపాలను తక్షణం సరిచేయడంతో పాటు చెక్‌పోస్టులను బలోపేతం చేయాలన్నారు. జిల్లా యంత్రాంగం నుండి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని ఆదాయాన్ని పెంచి లక్ష్యాన్ని చేరుకునేందుకు మైనింగ్ శాఖ అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. కార్యకలాపాలు నిలిచిపోయిన 102 మైనింగ్ యూనిట్లను పునఃప్రారంభిస్తే ఆదాయ వనరులు సమకూరుతాయన్నారు.

అలాగే వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్, రవాణా తదితర శాఖలకు కేటాయించిన వార్షిక లక్ష్యాలను గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటూ ఆదాయాలను వృద్ధి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదాయం సృష్టించే వనరులపై అధికారులు నిరంతర పర్యవేక్షణ సాగించాలని, లక్ష్యాల సాధనలో ఎట్టి రాజీ లేకుండా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# నూనెపల్లె మార్కెట్ యార్డ్ కాంపౌండ్ వాల్‌కు భూమి పూజ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 03:** నంద్యాల టౌన్ లోనీ నూనెపల్లె మార్కెట్ యార్డ్‌లో ప్రాంగణానికి భద్రత మరియు రక్షణ కల్పించడంలో కీలకమైన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌కు కాంపౌండ్ వాల్ నిర్మించడం వలన ఇక్కడ జరుగుతున్న వ్యాపార కార్యకలాపాలకు, రైతులకు మరియు నిల్వ చేసిన సరుకులకు పూర్తి భద్రత లభిస్తుందని తెలిపారు. ఈ నిర్మాణంతో నూనెపల్లె మార్కెట్ యార్డ్‌కు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమానికి, స్థానిక అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి కల్పన , గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, 21 వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి , మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్, గుద్దేటి వెంకటేశ్వర్లు, జెపి , బ్యాంకు తిమ్మయ్య, మంజుల సుబ్బరాయుడు, మిద్దె ఉసేని , రంగ ప్రసాద్, స్వామి నాయక్, వడ్డే జనార్ధన్, వడ్డే నాగేశ్వరరావు మరియు స్థానిక నాయకులు, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు, వ్యవసాయ అధికారులు, రైతు ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న.

## మదర్ తెరిసా స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేస్తున్న నంద్యాల వాసి ప్రముఖ పారిశ్రామికవేత్త గొల్ల రాజేష్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 03:**
నంద్యాల పట్టణం శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో బుధవారం కార్యక్రమ నిర్వాహకులు, సీనియర్ రిపోర్టర్ నూర్ బాషా ఆధ్యక్షతన నంద్యాల వాసి, ప్రముఖ పారిశ్రామికవేత్త గొళ్ళ రాజేష్ ఆర్థిక సహకారంతో పేద, మధ్య తరగతి ప్రజలకు
దీర్ఘకాలిక మందులకొనుగోలుకై దాదాపు 100 మందికి 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. గొళ్ళ రాజేష్ వ్యాపార రీత్యా అందుబాటులో లేనప్పటికీ తాను నమ్మే సిద్ధాంతం ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్న ఉద్దేశంతో, భారతరత్న నోబుల్ శాంతి గ్రహీత మదర్ థెరీసా స్ఫూర్తితో నంద్యాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తూ నేడు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు ప్రతి నెల మందులు కొనుగోలుకు ఆర్థిక సహాయంగా ప్రతి ఒక్కరికి 2,000 రూపాయల ఆర్థిక సాయం చేసి దాదాపు 2 లక్షల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీం, ఏపీయుడబ్లుజె జిల్లా కార్యదర్శి ఉస్మాన్ భాష, కార్యక్రమ సమన్వయకర్త, సీనియర్ జర్నలిస్ట్ నూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ సమాజంలో ఆదరణ కోల్పోయి, సంపాదించేందుకు వీలులేని పేదల ప్రజలకు ఇటువంటి తోడ్పాటు ఎంతో చేయూతనిస్తుందని, ఇటువంటి మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న గోళ్ళ రాజేష్ అభినందనీయుడని, అలాగే ఈ కార్యక్రమాన్ని నంద్యాలలో ఇంత పెద్ద స్థాయిలో నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.
ప్రభుత్వంతో పాటు ఇటువంటి దాతల చేయూత ఎంతో ఊరటనిస్తుందని ఆయన పేర్కొన్నారు. సంపాదించిన దాంట్లో కొంతమేర ఆర్థిక సహాయం చేయడం అనేది చాలా గొప్ప విషయమని, గత కొన్ని సంవత్సరాలుగా ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని ఇటువంటి గొప్ప కార్యక్రమాలు చేస్తున్న గోళ్ళ రాజేష్ పలువురికి ఆదర్శప్రాయుడని కొనియాడారు.
రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ నంద్యాలలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, ప్రభుత్వం నుండి పెన్షన్ రాని వారికి, పేదలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, గోళ్ళ రాజేష్ దాతృత్వం పది మందికి పంచి పెట్టాలి, మేలు చేయాలన్న ఆయన సేవా తత్పరతను కొనియాడారు. గోళ్ళ రాజేష్ స్థానికంగా లేకున్నా ఆయన స్థానిక విలేఖరి నూర్ భాషా ద్వారా ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీం మాట్లాడుతూ ధనవంతులు, కోటీశ్వరులు అనేకమంది ఉంటారని కానీ సహాయం చేసే గుణం కొందరికి మాత్రమే ఉంటుందని, అటువంటి కొద్ది మందిలో గోళ్ల రాజేష్ ఒకరిని ఆయన కొనియాడారు. నిజంగా ఎవరికైతే అవసరముంటుందో అటువంటి వారిని గుర్తించి ఈరోజు నూర్ భాషా ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, నంద్యాల పట్టణ ప్రజల తరుపున, మా అల్ మదద్ ఫౌండేషన్ తరపున గోళ్ళ రాజేష్ కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు రహీం పేర్కొన్నారు. ఏపీయుడబ్లుజె జిల్లా కార్యదర్శి ఉస్మాన్ భాషా మాట్లాడుతూ నంద్యాల ప్రాంతంలో సేవా కార్యక్రమాలు చేయాలనే తలంపుతో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న గోళ్ళ రాజేష్ అభినందనీయుడని, గతంలో వరద బాధితులకు దాదాపు 500 కుటుంబాలకు టిఫిన్, భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే కౌలు రైతులకు ఒక్కొక్కరికి మూడు వేల చొప్పున దాదాపు 100 మందికి మూడు లక్షల రూపాయలు అందించడంతో పాటు ఇంకా కౌలు రైతులకు సహాయం చేసెందుకు ముందుకు రావడం గూళ్ళ రాజేష్ దాతృత్వానికి నిదర్శనమని కొనియాడారు. అలాగే నేడు దాదాపు 100 మందికి పైగా దీర్ఘకాలిక రోగులకు ఒక్కొక్కరికి 2000 చొప్పున రెండు లక్షల రూపాయలను పంపిణీ చేయడం ఎంతైనా అభినందించదగ్గ విషయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న గోళ్ల రాజేష్ ను నంద్యాల ప్రజలు కృతజ్ఞతాభావం చూపించాలని ఆయన కోరారు.
కార్యక్రమ నిర్వాహకులు, సీనియర్ పాత్రికేయులు నూర్ భాషా మాట్లాడుతూ నంద్యాల పట్టణవాసి అయిన గోళ్ళ రాజేష్ తను పుట్టి పెరిగిన ప్రాంతానికి తన వంతు సహాయం ఇక్కడి ప్రజలకు చేయాలని ముందుకు రావడం, ఆ దిశగా తనను అందులో భాగస్వామ్యం చేయడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యుల వద్దకు వెళ్లాలంటేనే ఖర్చుతో కూడుకున్న పని అని భావించిన గోళ్ళ రాజేష్ తన వంతు సహాయంగా ప్రతి నెలా మందుల కోసం 2000 రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావడం శుభ పరిణామమని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నూర్ భాషా కోరారు. నంద్యాల ప్రాంత ప్రజలకు ఏమైనా చేయాలని సంకల్పంతో గోళ్ళ రాజేష్ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఆయన సేవా తత్పరతను నూర్ భాషా కొనియాడారు.

# స్వాతంత్ర్య సమరయోధులను, మహనీయులను అనుక్షణం స్మరించుకోవాలి.

## సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ డిసెంబర్ 03:**
డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు మన దేశ మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ జయంతి మరియు స్వాతంత్ర్య సమరవీరుడు ఖుదీరాం బోస్ జయంతి మరియు శ్రీ ద్యాన్ చంద్ హాకీ క్రీడాకారుడు వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు. వారిని స్మరించుకున్నారుఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ
మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు
1) శ్రీ డా. బాబు రాజేంద్ర ప్రసాద్ 1884 డిసెంబర్ 3 జన్మించారు. భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రపతి. ఈయన 1950 నుండి 1962 వరకు రాష్ట్రపతి బాధ్యతలను నిర్వహించాడు.ఈయన భారత స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు.



మహాత్మాగాంధీ మద్దతుదారునిగా అతడు 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం, 1941లోజరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడు. 1950 లో భారతదేశం గణతంత్ర రాజ్యంగా అవతరించిన తరువాత ఈయన రాజ్యాంగ పరిషత్తు ద్వారా మొదటి రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడు. 1957లో ఈయన రెండవసారి రాష్ట్రపతిగా ఎన్నికై, రెండు సార్లు భారత రాష్ట్రపతి పదవినలంకరించిన ఏకైక వ్యక్తిగా చరిత్రలో నిలిచాడు. ఇలాంటి స్వాతంత్ర్య సమరయోధులను అనుసరించి వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయాలకు అనుగుణంగా కృషి చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.2) ధ్యాన్ చంద్ భారతీయ మైదాన హాకీ క్రీడాకారుడు. ధ్యాన్ చంద్ 1905 ఆగస్టు 29 జన్మించారు. ఒక సుప్రసిద్ధ భారతీయహాకీ ఆటగాడు. హాకీ క్రీడలో ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారుల్లో ఒకడు. గోల్స్ చేయడంలో మంచి ప్రతిభ కనబరిచేవాడు. భారతదేశానికి హాకీలో స్వర్ణయుగంగా పరిగణించదగిన 1928, 1932, 1936 ఒలంపిక్ క్రీడల్లో వరుసగా బంగారు పతకాలు సాధించి పెట్టాడు. ఆయన జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుతున్నారు.ఈయన 3-12-1979 న స్వర్గస్తులైనారు. ఇలాంటి మహానుభావులను అనుసరించి వారి ఆశయాలను కొనసాగించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.3) ఖుదీరాం బోస్ డిసెంబరు 3 -1889 జన్మించారుభారతీయ స్వాతంత్ర్యసమరవీరులలో మొదటితరానికి చెందిన అతిపిన్నవయస్కుడు. భారతదేశాన్ని వేధిస్తున్న బ్రిటిష్ అధికారిపై బాంబువేసిన మొదటి సాహసవీరుడు ఖుదీరాం. ఈ కారణంగా అతనిని ఉరితీసేనాటికి అతనివయసు కేవలం 18 సంవత్సరాలు ఆగస్టు 11-1908 స్వర్గస్తులైనారు. ఇటువంటి మహనీయులను ఎల్లవేళలా స్మరించుకుంటూ విద్యార్థి దశ నుండే దేశ భక్తి, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి కోరారు.

# ఎస్టీ జాబితాలో ఇతర కులాలను చేరిస్తే ఒప్పుకోము.

## గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 03:**
ఎస్టీ జాబితాలో ఇతర కులాల్ని చేర్చే నిర్ణయాన్ని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి వెంటనే ఉపసంహరించుకోవాలి.బోయ వాల్మీకులు బెంతు ఓరియాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తీసుకొచ్చిన ప్రస్తావనాన్ని వెంటనే మానుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని స్థానిక జిపిఎస్ కార్యాలయం నుండి ఆయన ఓ ప్రకటన ద్వారా తెలిపారు.



ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ అట్టడుగునా నివసిస్తున్న గిరిజనులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి గాని ఇతర కులాలను చేర్చి గొంతు కోసే నిర్ణయాలను మానుకోవాలన్నారు. అది గిరిజనుల గొంతుకోసే నిర్ణయమని, అది రాజ్యాంగ విరుద్ధమని గిరిజన జాతిని అంతం చేసేందుకు ఎంపీ బైరెడ్డి శబరి తీసుకున్న నిర్ణయం విడ్డూరంగా ఉందని తెలిపారు. అభివృద్ధి చెందిన బీసీ కులాలను ఎస్టీ జాబితాలో చేరిస్తే గిరిజనుల జీవన విధానంపై ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలు తీసుకున్నవారు అవుతారని అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా గిరిజనులను ఒక బంతిలా తీసుకొని ఆడుకుంటున్నారే గాని మమ్మల్ని మనుషులుగా చూడడం లేదని తెలిపారు. ఏ ప్రభుత్వం వచ్చినా గిరిజనులపైనే పడి వారి జీవన విధానంపై ప్రభుత్వాలు వివక్షత చూపుతున్నారని వాపోయారు. గిరిజనులకు విరుద్ధంగా కేంద్రమంత్రికి ఎంపీ బైరెడ్డి శబరి వినతి పత్రం సమర్పించడం సమంజసం కాదని అన్నారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలో ఎక్కువ శాతం గిరిజనులే ఉన్నారని విషయాన్ని మీరు మర్చిపోయినట్లు ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్న గిరిజనులను ఆదుకొని 10% రిజర్వేషన్ను పెంచాలని కోరారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు.

## నంద్యాల జిల్లా జనసేన పార్టీ నాయకులు దండు మురళీ కృష్ణ.

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్లోని దివ్యాంగులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు దండు మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు అనేక రంగాల్లో రాణిస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. విభిన్న ప్రతిభావంతులకు జనసేన మొదటి నుంచీ అండగా నిలుస్తోంది. కూటమి ప్రభుత్వ పాలనలో దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలు చెల్లిస్తున్నాం. వారికి అన్ని విధాల చేయూత అందిస్తాం. సవాళ్లను అధిగమించి దివ్యాంగులు జీవితంలో విజయం సాధించాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కల్యాణ్ గారు బుధవారం సాయంత్రం మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులు శ్రీ గోగన ఆదిశేషు, శ్రీ శెట్టివారి రఘులతో ముచ్చటించారు.
మార్కాపురానికి చెందిన శ్రీ రఘు, బాపట్లకు చెందిన శ్రీ ఆదిశేషుల జీవనం, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్తున్న దివ్యాంగుల జీవితాలు ఎందరికో స్ఫూర్తిగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా వారిద్దరికీ జ్ఞాపికలు అందించారు. వారిద్దరూ మాట్లాడుతూ 'కూటమి ప్రభుత్వం పింఛను మొత్తాన్ని పెంచడం మూలంగా తమ జీవనానికి ఒక వెసులుబాటు దొరికింది' అని చెబుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికీ, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలియచేశారు.

# లక్ష్యసాధనకు వైకల్యం అడ్డురాదు.

**ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 03:**
లక్ష్యసాధనకు వైకల్యం అడ్డురాదని మండల విద్యాధికారి రామసుబ్బయ్య అన్నారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వైకల్యం అనేది మనసుకు సంబంధించినది కానీ శరీరానికి సంబంధించినది కాదని ఆయన అన్నారు. తల్లితండ్రులు చిన్నారుల పట్ల శ్రద్ధ వహిస్తే దేనినైనా సాధించగలరని తెలిపారు.వైకల్యం గల చిన్నారుల కొరకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని వివరించారు. రవాణా భత్యం,ఎస్కార్ట్ అలవెన్సులు, స్టైఫండ్, ట్రై సైకిల్, హియరింగ్ వస్తువులు, అవసరమైన వస్తువులతో పాటు, ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా స్థాయిలో దివ్యాంగుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# డ్రగ్స్ ను నియంత్రణ చేద్దాం-యువతను కాపాడుకుందాం.

**యువతకు పిలుపునిచ్చిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు.**

**మత్తు పదార్థాల బారి నుండి యువతను కాపాడుకుందాం.**

**దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేద్దాం.**

**యువతను నిర్వీర్యం చేస్తూ నేర సంస్కృతిని ప్రేరేపిస్తున్న గంజాయి మత్తు పదార్థాల ను ప్రభుత్వం పూర్తిగా నిషేధించాలి.**

**ఆంధ్రప్రగతి నంద్యాల నవంబర్ డిసెంబర్ 03:**
ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని ఉత్తమ కుమార ఉపన్యాసాలు ఇచ్చి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం, ప్రత్యేక దళాలను ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత మాది అంటూ ప్రగల్బాలు పలికిన ప్రభుత్వ పెద్దలు అధికార పార్టీ నాయకులు నేడు రాష్ట్రంలో వరుస ఘటనలు జరుగుతున్న ఏమైపోయారనే ప్రశ్న అందరిలోనూ తలెత్తుతుంది.
ప్రతిరోజు గంజాయి రవాణా జరుగుతుంది. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట గంజాయిని పట్టుకున్నాం అనే వార్తలు రోజు చూస్తూనే చదువుతూనే ఉన్నాం.
ఎప్పుడూ లేనివిధంగా విశ్వవిద్యాలయాలు, మొదలుకొని పాఠశాలల వరకు మారుమూల గ్రామాలు మొదలుకొని రాష్ట్ర రాజధాని ప్రాంతాలైన విజయవాడ గుంటూరులలో సైతం గంజాయి బహిరంగంగా విచ్చలవిడిగా దొరుకుతున్నది అనేది బహిరంగ రహస్యం.గంజాయిని సేవిస్తున్న వారు,దాన్ని విక్రయిస్తున్న వారు, గంజాయి విక్రయదారులకు భుజం కాస్తున్న రాజకీయ పార్టీల నేతలు సాగిస్తున్న హత్యలు సమాజాన్ని కలవర పరుస్తున్నాయి.
ఈమధ్య నెల్లూరు నగరంలో పెంచలయ్య అనే యువకుడ్ని పట్టపగలే స్కూటర్ తో ఢీ కొట్టి, కత్తులతో పొడిచి చంపిన ఘటన చూస్తే గంజాయి మాఫియా ఎంత భరితగించిందో అర్థమవుతుంది. నెల్లూరు ఘటన ఒక ఉదాహరణ మాత్రమే గంజాయి బారిన పడి ఏ విధంగా లైంగిక వేధింపులు జరుగుతున్నాయి. అత్యాచారాలు జరుగుతున్నాయి, దాడులు దోపిడీలు జరుగుతున్నాయో రోజు చూస్తూనే ఉన్నాము.గత ఆరు నెలల్లో గంజాయి, మత్తు పదార్థాల సంబంధిత కేసుల్లో అరెస్ట్ అయిన యువకుల సంఖ్య పెరిగిపోయింది.సంబంధిత కేసుల్లో వాయిదాలకు కోర్టులకు వచ్చినప్పుడు కోర్టుల వద్ద న్యాయమూర్తులు పోలీసులు ఉన్నారన్న భయం ఏమాత్రం కనిపించకుండా విరు ప్రవర్తించే తీరు ఇతర కేసుల్లో కోర్టులకు వెళ్లే




వారికి సైతం భయం కలిగించేలా ఉంది అంటే అతిశయోక్తి కాదు.హై స్కూల్ స్థాయి పిల్లల నుండి ఇంజనీరింగ్ పీజీ యూనివర్సిటీ స్థాయి యువత వరకు గంజాయి చేరుతుందంటే ఈ మాఫియా కొన్న నెట్వర్క్ ఎంతవరకు విస్తరించిందో అర్థం చేసుకోవచ్చు. ఒకపక్క పది సంవత్సరాల వయసు నుండి 17 సంవత్సరాల వయసున్న మైనర్ బాలికలు 88 లక్షల మంది మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసుల్లో చిక్కుకున్నట్లు జాతీయ నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో గణాంకాలు చెబుతున్నాయి. వీటికి అలవాటు పడ్డ పిల్లలు డబ్బు కోసం వృద్ధులు పైన కుటుంబ సభ్యుల పైన చేసిన నేరాలు 31,365 కేసులు నమోదయ్యాయిరాజకీయ వ్యక్తుల ఒత్తిడికి లోనై చర్యలు చేపట్టడం లేదా...?పలు రాజకీయ పార్టీలు, పలువురు ప్రజాప్రతినిధులు రాజకీయపక్షాల అండ ఉండడంవల్లనే గంజాయి మాదకద్రవ్యాల మాఫియాలు తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి.రాజకీయ పక్షాలు వారి స్వార్ధ ప్రయోజనాల కోసం యువతని వారి చుట్టూ తిప్పుకోవడానికి మత్తు పదార్థాలకు బానిసలుగా చేస్తున్న పరిస్థితులు అధికమయ్యాయి.నేటి సమాజంలో అవినీతిని , నిరుద్యోగాన్ని, ధరల పెరుగుదలను, అభివృద్ధిని, తప్పును తప్పు అని ప్రశ్నించే యువత తయారు కాకూడదు అన్నది పాలకవర్గాల లక్ష్యం. కాబట్టి కాబట్టి ప్రభుత్వ యంత్రాంగం తమ స్వార్ధాన్ని విడి పోలీసు యంత్రాంగాన్ని రంగంలోకి దింపి రాష్ట్రవ్యాప్తంగా గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు ఇటువంటి వాటిపైన ప్రత్యేక బలగాలను మొహరింపు, నిఘా వర్గాల ఏర్పాటు చేసి ఇటువంటి గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలను అమ్మేటువంటి వ్యాపారస్తులకు వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో యువతను చైతన్యం చేస్తూ డ్రగ్స్ ప్రభావం యువత పైన ఎంతవరకు పడుతుందో అవగాహన చేసి డ్రగ్స్ మాఫియాకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని వారు తెలిపారు. యువతను నిర్వీర్యం చేస్తున్న మద్యం డ్రగ్స్ మత్తు పదార్థాలు గంజాయి ఇతర సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఎన్నో పోరాటాలను చైతన్య కార్యక్రమాలను నిర్వహించింది. కొంతమంది యువకులు ముందు యుగం దూతలు - పావన నవజీవన బృందావన నిర్మాతలు అని మహాకవి శ్రీశ్రీ పేర్కొన్నట్లుగా యువశక్తి నీ సంపూర్ణంగా వినియోగించుకునే విధానాలు పాలకులు రూపొందించేందుకు యువతను జాగ్రత్త చేసే,ఉద్యమాలు నిర్మించేందుకు దేశ సార్వభౌమాత్వానికి ముప్పుగా పరిణమించిన రాజ్యాంగ విచ్ఛిన్నానికి పాల్పడుతున్న దుష్టశక్తులను ఎదుర్కొని తరిమికొట్టి సామర్థ్యాన్ని యువత పెంపొందించుకునేందుకు అవసరమయ్యే సమగ్రమైన యువజన విధానాలు కొరకు హక్కుల సాధన కొరకు నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చేయి చేయి కలుపుదాం. కదులుదాం. కదిలిద్దాం.
చైతన్యం చేద్దాం.సంఘటితమవుదాం.సామాజిక చైతన్యం,శాస్త్రీయ దృక్పథం వంటి ఉన్నత ఆలోచన విధానాలతో ముందుకు సాగుదాం.

## మహానంది మండలంలో 'రైతన్న.. మీకోసం.



**ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 03:**
మహానంది మండలంలోని బుక్కాపురం, బొల్లవరం, నంది పల్లె, గాజులపల్లె, తమ్మడపల్లె తదితర గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో 'రైతన్న.. మీకోసం' కార్యక్రమం బుధవారం అధికారులు నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో స్థూల నికర ఆదాయం పెంచడం పెంచడంతో పాటు, పశు పోషణ,నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఆహార ప్రాసెసింగ్ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ దృష్టి సారించిందన్నారు. సన్న చిన్న కారు రైతులకు బిందు సేద్యం ద్వారా 90 శాతం సబ్సిడీ ద్వారా బిందు సేద్యం పరికరాలు, ఎం ఎస్ పి ,ఎం ఐ ఎస్ ద్వారా రైతు పంటను కొనుగోలు చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, ఆచార్య ఎన్జీరంగా ప్రిన్సిపల్ జయలక్ష్మి, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దారుల్ ఉలూమ్ సబీలుల్ హుదాలో 'అబ్నాయే ఖదీమ్' సదస్సు విజయవంతం

**ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ డిసెంబర్ 03:**
నంద్యాల దారుల్ ఉలూమ్ సబీలుల్ హుదా ఆధ్వర్యంలో బుధవారం భీమవరం రోడ్ లో ఉన్న మస్జిదే ఆలుఫరా?న్ నందు 'అబ్నాయే ఖదీమ్' (పూర్వ విద్యార్థుల) సదస్సు ఘనంగా జరిగింది. సంస్థలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల సేవలను పరిచయం చేయడం మరియు వారి అనుభవాలను పంచుకోవడంలో పూర్వ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు.






ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ "దారుల్ ఉలూమ్ సబీలుల్ హుదా సంస్థ కేవలం ధార్మిక విద్యకే పరిమితం కాకుండా, విద్యార్థులకు ఉత్తమ సామాజిక బాధ్యతలను, విలువలను కూడా నేర్పిస్తోందని. తద్వారా విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ, దేశాభివృద్ధిలో క్రియాశీల భాగస్వాములను చేయడం నిజంగా అభినందనీయం" అని ప్రశంసించారు. "పూర్వ విద్యార్థులు వైద్యం, విద్య, వాణిజ్యం మరియు సామాజిక సేవ వంటి వివిధ రంగాలలో అందిస్తున్న విశేష సేవలు ఆదర్శప్రాయని . సంస్థ ద్వారా పొందిన విజ్ఞానంతో సమాజానికి మేలు చేస్తున్న వారి కృషిని అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో అత్యున్నత శిఖరాలను అధిరోహించి, దేశం గర్వించే విధంగా తమ వంతు సేవలు అందించాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , అబ్దుల్ హదీ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ , నేషనల్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్, షరీఫ్, మున్నా , అహ్మద్, ఈదుల మౌలానా, రఫీ, వలి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీమతి సబిహా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డూ అదుపులేని వెండి ధరలు

### వేలల్లో పెరుగుతూ బంగారానికి సవాల్

### రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిక

న్యూఢిల్లీ, **డిసెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**



వెండిధరలు అదరగొడుతున్నాయి. బంగారంతో నాకేంటి పోటీ అన్నట్లుగా అమాంతంగా పెరుగుతున్నాయి. పెరగడమే తప్ప తగ్గడం లేదు. సరిగ్గా ఏడాది క్రితం వెండి ధర కిలో తొలిసారి లక్ష రూపాయలు దాటితే అంతా అబ్బో అనుకున్నారు. కానీ, ఇప్పుడు అదే వెండి పసిడికి ఏమాత్రం తక్కువ కానంటోంది. పట్టపగ్గాల్లేకుండా దూసుకెళుతోంది. దేశీయంగా కిలో వెండి రూ.1.84 లక్షల వద్ద సరికొత్త రికార్డు గరిష్ఠాలను నమోదు చేసింది. అటు పసిడి సైతం రూ.1.30 లక్షల పైనే పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధర పెరగడానికి తోడు, రూపాయి విలువ పతనం కావడమూ ఈ లోహాల ధరల పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. వెండి అత్యధికంగా రూ.3,126 పెరిగి రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరింది. బుధవారం డాలరుతో రూపాయి మారకం విలువ 90 మార్కు దాటింది. దీంతో దేశీయంగా వీటి ధరలు పెరిగాయి. దీనికితోడు యూఎస్ ఫెడ్ వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు కూడా అంతర్జాతీయ మార్కెట్‌లో ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,204 వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 57.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. కిలో వెండి రూ.1.83 లక్షలుగా ఉంది. గతంలో దేవుళ్ల బొమ్మలు, పూజా సామగ్రి, సంపన్నుల ఇళ్లల్లో పళ్లాలు, గ్లాసులకు వెండిని దేశీయంగా వినియోగించేవారు. కొవిడ్ తర్వాత పరిస్థితులు మారాయి. పారిశ్రామికంగా వెండి వినియోగం పెరిగింది. సౌర విద్యుత్ రంగం, విద్యుత్ కార్లు, మొబైల్స్ తదితర రంగాల నుంచి దీనికి డిమాండ్ పెరిగింది. దీనికితోడు చిన్న మదుపరులు పెట్టుబడి కోసం వెండిని కొనడం ప్రారంభించారు. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే శక్తి బంగారంతో పాటు వెండికీ ఉందని చెబుతుండటంతో, మదుపరుల్లో ఆసక్తి పెరుగుతోంది. దీంతో ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు పెడుతున్నారు.

-----------

# మరింతగా క్షీణించిన రూపాయి

ముంబై, **డిసెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**
యుఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కనిష్ట స్థాయికి పడిపోయింది. ఉదయం ట్రేడింగ్‌లో 6 పైసలు తగ్గి చరిత్రలో తొలిసారిగా 90.02కి చేరుకుంది. గ్రీన్‌బ్యాక్‌తో పోలిస్తే 89.96 వద్ద ప్రారంభమైన రూపాయి, రికార్డు స్థాయిలో 90.15కి చేరుకుంది. తరువాత కొంత కోలుకుని 90.02 వద్ద ట్రేడవుతోంది. ఇది దాని మునుపటి ముగింపు కంటే 6 పైసలు తగ్గింది. బ్యాంకులు అధిక స్థాయిలో యుఎస్ డాలర్లను నిరంతరం కొనుగోలు చేయడం, ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు కొనసాగడం దీనికి కారణమని చెబుతున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్లలో, సెన్సెక్స్ 165.35 పాయింట్లు తగ్గి 84,972.92కు, నిఫ్టీ 77.85 పాయింట్లు తగ్గి 25,954.35కు చేరుకుంది. రూపాయి క్షీణత అకస్మాత్తుగా సంభవించలేదు. ఇది 2025 అంతటా క్రమంగా తగ్గుతూ వచ్చింది. అప్పుడప్పుడు తిరిగి పుంజుకునే సంకేతాలు వచ్చినప్పటికీ కొనసాగలేకపోయింది. 2025 ప్రారంభంలో రూపాయి బలహీనపడటం ప్రారంభమైంది. 2025 జనవరి మధ్య నాటికి, రూ.86.70కి పడిపోయింది. మార్చి 10న 30 పైసలు తగ్గి సుమారు రూ.87.25కి చేరుకుంది. సెప్టెంబర్‌లో ఇది ఆల్‌టైమ్ కనిష్ట స్థాయికి చేరుకుంది. దాదాపు రూ.88.79కి చేరుకుంది. నవంబర్ 21న రూ.89.49కి పడిపోయింది. నవంబర్ చివరిలో ఇది కోలుకునే సంకేతాలను చూపించింది. కొన్ని రోజుల్లో రూపాయి రూ.89.26– రూ.89.28 మధ్య ట్రేడవుతూ నిలిచింది. కానీ దీనిని నిలబెట్టుకోలేకపోయింది. డిసెంబర్ నాటికి ఇది 90 దాటి దిగువకు పడిపోయింది.

## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఎంపిల ఆందోళన

న్యూఢిల్లీ,**డిసెంబర్ 3,ఆంధ్ర ప్రగతి** మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా బుధవారం ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు ఆవరణలో నిరసన చేపట్టారు. ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఇండియా బ్లాక్ ఎంపీలు పాల్గొన్నారు. 'కార్పొరేట్ జంగిల్ రాజ్‌కి నో ? కార్మిక న్యాయానికి ఎస్' అని రాసిన బ్యానర్లు పట్టుకుని ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు.
కాగా, పార్లమెంటు సమావేశాల రెండో రోజు కూడా ఎస్ఐఆర్‌పై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో.. కేంద్ర ప్రభుత్వం దీనిపై డిసెంబర్ 9న చర్చించేందుకు ఆమోదించింది. డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్నాయి.

## పాన్ మసాలా ప్యాకెట్లపై ధర తప్పనిసరి

**డిసెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**
పాన్ మసాలా ప్యాకెట్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్యాకెట్ పరిమాణం, బరువుతో సంబంధం లేకుండా ప్రతి పాన్ మసాలా ప్యాకెట్‌పై రిటైల్ అమ్మకం ధర ను తప్పనిసరిగా ముద్రించాలని ఆదేశించింది. ఈ కొత్త నిబంధనలు 2026 ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి.ఈ మేరకు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ 'లీగల్ మెట్రాలజీ (ప్యాకేజ్డ్ కమోడిటీస్) రెండవ (సవరణ) నిబంధనలు, 2025'ను అధికారికంగా విడుదల చేసింది. ఇప్పటివరకు 10 గ్రాములు లేదా అంతకంటే తక్కువ బరువున్న చిన్న ప్యాకెట్లకు ధర ముద్రణ నుంచి మినహాయింపు ఉండేది. తాజా సవరణతో ఆ మినహాయింపును తొలగించారు. దీంతో అన్ని రకాల ప్యాకెట్లపై ఎమ్మార్పీతో పాటు ఇతర చట్టబద్ధమైన ప్రకటనలన్నీ ముద్రించాల్సి ఉంటుంది.ఈ నిర్ణయం వెనుక రెండు ప్రధాన కారణాలున్నాయని కేంద్రం తెలిపింది. మొదటిది, వినియోగదారుల హక్కుల పరిరక్షణ. ప్యాకెట్ ఎంత చిన్నదైనా దానిపై ధర స్పష్టంగా ఉండటం వల్ల, కొనుగోలుదారులు మోసపోకుండా సరైన నిర్ణయం తీసుకునేందుకు వీలవుతుంది. రెండవది, జీఎస్టీ వసూళ్లను సులభతరం చేయడం. ఎమ్మార్పీ ఆధారిత పన్నుల విధానం సక్రమంగా అమలు కావడానికి, పన్నుల లెక్కింపు, వసూళ్లు పారదర్శకంగా జరగడానికి ఇది దోహదపడుతుందని మంత్రిత్వ శాఖ వివరించింది.ప్రస్తుతం పాన్ మసాలా, పొగాకు ఉత్పత్తులపై 28 శాతం జీఎస్టీతో పాటు అదనంగా పరిహార సెస్ కూడా విధిస్తున్నారు. ఈ అధిక పన్నులను కొనసాగించేందుకు జీఎస్టీ పరిహార సెస్‌ను ఎక్సైజ్ లెవీతో భర్తీ చేసేందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ త్వరలో బిల్లులు ప్రవేశపెట్టనున్నారు.

# పండుగ వాతావరణంలో రైతన్న - మీ కోసం

### ఎంఎల్ఏ భూమ అఖిలప్రియ సూచనల మేరకు సాగు నీరు విడుదల చేయాలి. - సొసైటి చైర్మన్ కాటం రెడ్డి అరుణమ్మ.




**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల డిసెంబర్ 03:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమం చేపట్టిందని రైతన్నల సాగును లాభదాయకంగా మార్చేందుకు బుధవారం జరిగిన రైతన్న మీ కోసం అనే వినూత్న కార్యక్రమం పండుగ వాతావరణం లో జరిగిందని బోయలకుంట్ల గ్రామ పీఏసీఎస్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి అరుణమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని బోయలకంట్ల గ్రామంలో సొసైటీ సీఈఓ కానాల దస్తగిరి అధ్యక్షతన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, మరియు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ యూనివర్సిటీ ప్రొఫెసర్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు అధికారులు ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి అరుణమ్మ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం సాగును లాభసాటిగా మార్చేందుకు అధిక దిగుబడులు సాధించేందుకు తక్కువ పెట్టుబడితో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుతూ పండుగ వాతావరణం సృష్టించాలన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం నవంబర్ నెల 24 నుంచి 'రైతన్నా మీ కోసం' అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఆరుగాలం కష్టపడే అన్నదాతలు సాగు చేసిన ప్రతి ఎకరా ఈ క్రాప్ బుకింగ్ చేసినట్లు వ్యవసాయ అధికారి సుధాకర్ తెలియజేశారు. వ్యవసాయాన్ని పండుగ వాతావరణంలో మార్చేందుకు అధిక పెట్టుబడుల నుండి రైతులకు ఉపశమనం కలిగించేలా వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది అన్నదాతలకు అందుబాటులో ఉంటూ తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి అరుణమ్మ సూచించారు.
ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఒకవైపు కేసీ కెనాల్, మరో వైపు తెలుగుగంగ నీటి వనరులు ఉన్నాయని ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ గారి సూచనల మేరకు రైతుల సంక్షేమం కోసం సాగునీరు విడుదల చేసి రెండు కార్లు పండించుకునే విధంగా నీటి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి అరుణమ్మ తెలియజేశారు.
అధికారులు ప్రజా ప్రతినిధులు రైతుల వద్దకు వెళ్లి ఆధునిక సాగు పద్ధతులు, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడానికి రాష్ట్రం యొక్క కొత్త ఐదు అంశాల వ్యూహంపై రైతులకు అవగాహన కల్పించామన్నారు.
ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి రైతుల సంక్షేమం అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయలకుంట్ల సొసైటీ సిబ్బంది వ్యవసాయ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో స్క్రబ్ టైఫస్ కలకలం

### ఇప్పటికే ఇద్దరు మృతి చెందగా..కొందరికి లక్షణాలు

**పల్నాడు,డిసెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**
పల్నాడు జిల్లాలో స్క్రబ్ టైఫస్ కలకలం సృష్టిస్తుంది. ఈ లక్షణాలతో ఇద్దరు మహిళలు మృతి చెందారు. అలానే మరొకరు చికిత్స పొందుతున్నారు. ముప్పాళ్ల మండలం రుద్రవరం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని జ్యోతి జ్వరం, ఒంటినొప్పులతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 20 రోజుల క్రితం మరణించింది. రాజుపాలెంకు చెందిన వృద్ధురాలు నాగమ్మ కూడా జ్వరంతో చికిత్స పొందుతూ 20 రోజుల క్రితం మృతి చెందింది. అలానే రాజుపాలెం మండలం కొత్తూరుకు చెందిన మరో వృద్ధురాలు సాలమ్మ కూడా స్క్రబ్ టైఫస్ లక్షణాలతో ప్రస్తుతం ఆస్పత్రిలో




చికిత్స పొందుతోంది. చనిపోయిన జ్యోతి, నాగమ్మల శాంపిల్స్ ను టెస్టుల కోసం ముంబై పంపించారు. పరీక్షల్లో స్క్రబ్ టైఫస్‌తో మృతిచెందినట్లు రిపోర్టుల్లో తేలినట్లు ప్రచారం జరుగుతుంది. దీని గురించి స్పష్టత రావాల్సి ఉంది.
స్క్రబ్ టైఫస్ వ్యాధి గురించి వైద్యులు పలు వివరాలు తెలిపారు. నల్లిని పోలిన చిన్న కీటకం స్క్రబ్ టైఫస్. గత కొన్నేళ్లుగా జిల్లాలో తన ఉనికిని చాటుకుంటూనే ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దీని బారినపడి ఇబ్బంది పడుతున్న వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. స్క్రబ్ టైఫస్ కాటుతో సోకే బ్యాక్టీరియా ప్రభావాన్ని గుర్తించేందుకు గుంటూరు సమగ్రాసుపత్రిలో ప్రయోగశాల ఉందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి తెలిపారు. అనుమానిత లక్షణాలున్న వారి రక్త నమునాలు పంపితే నిర్ధారణ పరీక్షలు చేస్తామని వైద్యులు తెలిపారు. పాజిటివ్‌గా గుర్తిస్తే చికిత్స అందిస్తారని వైద్యాధికారి డాక్టర్ రవి తెలిపారు. ఇది మనుషుల నుంచి మనుషులకు వ్యాపించదని వివరించారు. తగిన జాగ్రత్తలు తప్పనిసరి అని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

# బెంగాల్‌లో సర్ సక్రమంగా సాగేలా చూడండి

### బిజెపి ఎంపిలకు మోడీ హితోక్తులు



**న్యూఢిల్లీ,డిసెంబరు3 :**
పశ్చిమబెంగాల్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాని నిర్వహణపై బెంగాల్‌కు చెందిన భాజపా ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారని సమాచారం. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇదిలాఉంటే.. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ 'భాజపా కమిషన్'గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఎన్ని కేంద్ర సంస్థలను రాష్ట్రంలోకి తీసుకువచ్చినా.. ఎంత ఖర్చుపెట్టినా తనను రాజకీయపరంగా ఓడించలేరని గతంలో విరుచుకుపడ్డారు. అలాగే 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ సూచించారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండా.. విపక్షాల ట్రాప్‌లో చిక్కవద్దని బెంగాల్ భాజపా ఎంపీలకు హితబోధ చేశారు. అంతేగాకుండా ఆ రాష్ట్రంలో భాజపా ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని గుర్తుచేశారు. 2021లో ఆ సంఖ్య 65కు చేరింది. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలతో పేర్కొన్నారు. కాగా.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందన వచ్చింది.



# రుతురాజ్, కోహ్లీ సెంచరీలు వృథా.. రెండో వన్డేలో దక్షిణాఫ్రికా విజయం

దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది. రుతురాజ్ గైక్వాడ్ (83 బంతుల్లో 105 పరుగులు), విరాట్ కోహ్లీ (93 బంతుల్లో 102 పరుగులు) శతకాలతో రాణించారు. చివరలో కే.ఎల్. రాహుల్ 43 బంతుల్లో 66 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

359 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 49.2 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్ 1-1తో సమం అయింది. దక్షిణాఫ్రికా ఓపెనర్ ఐడెన్ మార్‌క్రమ్ 98 బంతుల్లో 110 పరుగులు, మాథ్యూ బ్రిట్జ్కే 64 బంతుల్లో 68 పరుగులు, డెవాల్డ్ బ్రెవిస్ 34 బంతుల్లో 54 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్ డిసెంబర్ 6న విశాఖపట్నంలో జరగనుంది.



# జోష్ ఇంగ్లిస్ అద్భుతమైన సెంచరీ



ఆస్ట్రేలియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య యాషెస్ సిరీస్‌లో రెండవ టెస్ట్ గబ్బాలో జరుగుతుంది. ఇది డే-నైట్ టెస్ట్ అవుతుంది. దీని కోసం ఆస్ట్రేలియా జట్టులో మార్పు ఉంది. జట్టులోని టాప్ ఆర్డర్‌లో ఉస్మాన్ ఖవాజాను తొలగించడం వల్ల ఈ మార్పు జరిగింది. గబ్బాలో జరగనున్న డే-నైట్ టెస్ట్‌లో ఉస్మాన్ ఖవాజా స్థానంలో, ఈ సంవత్సరం జనవరిలో 10 ఏళ్ల చరిత్రను పునరావృతం చేసిన బ్యాట్స్‌మన్‌ను జట్టులో చేర్చారు. రెండవ టెస్ట్‌లో ఆస్ట్రేలియా జట్టులో భాగమైన జోష్ ఇంగ్లిస్ గురించి మనం మాట్లాడుతున్నాం. ఈ ఏడాది జనవరిలో జోష్ ఇంగ్లిస్ తన టెస్ట్ అరంగేట్రం చేశాడు. శ్రీలంక పర్యటనలో అతని అరంగేట్రం జరిగింది. అక్కడ అతను గాలేలో తన మొదటి టెస్ట్‌లో అద్భుతమైన సెంచరీ సాధించాడు. దీంతో 10 సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టాడు. 2015లో ఆడమ్ వోగ్స్ తర్వాత, టెస్ట్ అరంగేట్రంలో సెంచరీ సాధించిన రెండవ ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్‌గా జోష్ ఇంగ్లిస్ నిలిచాడు. జనవరి 2025లో టెస్ట్ అరంగేట్రం చేసిన జోష్ ఇంగ్లిస్, ఆరు నెలల తర్వాత టెస్ట్ జట్టులోకి తిరిగి రావడంతో డిసెంబర్ 2025లో మరోసారి ముఖ్యాంశాల్లోకి వచ్చాడు. జూన్ 2025లో తన చివరి టెస్ట్ ఆడిన జోష్ ఇంగ్లిస్, డిసెంబర్ 2025లో జరగనున్న డే-నైట్ టెస్ట్‌లో ఆడుతున్నట్లు కనిపించవచ్చు. ఉస్మాన్ ఖవాజా స్థానంలో అతన్ని జట్టులోకి తీసుకున్నారు. కానీ అతను మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది. జోష్ ఇంగ్లిస్ టెస్ట్ రికార్డు అద్భుతంగా ఉంది. అతను ఇప్పటివరకు ఆడిన మూడు టెస్ట్‌లలో నాలుగు ఇన్నింగ్స్‌లలో 119 పరుగులు, 1 సెంచరీ చేశాడు. ఈ కాలంలో అతని సగటు 29.75గా ఉంది. రెండవ టెస్ట్ జట్టులో ఇంగ్లిస్ చేరికను తాత్కాలిక కెప్టెన్ స్టీవ్ స్మిత్ స్వయంగా ధృవీకరించాడు. ఇంగ్లిస్ తన కెప్టెన్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాడా లేదా అనేది మ్యాచ్ సమయంలో మాత్రమే తెలుస్తుంది. ఇదిలా ఉండగా, ఉస్మాన్ ఖవాజా వెన్నునొప్పితో బాధపడుతున్నారని, దీని కారణంగా అతను రెండో టెస్ట్ నుంచి వైదొలిగాడని తెలుస్తోంది. గాయం ఉన్నప్పటికీ, ఖవాజా జట్టుతోనే ఉంటాడని, తన పునరావాసాన్ని కొనసాగిస్తాడని క్రికెట్ ఆస్ట్రేలియా పేర్కొంది.

# ఎవరైనా దేశవాలీలో ఆడాల్సిందే



టీమిండియా మాజీ సారథులు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరికీ బీసీసీఐ చాలా క్లియర్ మెసేజ్ పంపింది. వారి ఫామ్ అద్భుతంగా ఉన్నా, ఫిట్‌నెస్ మెరుగుపడినా.. జాతీయ జట్టుకు ఆడనప్పుడు తప్పకుండా దేశవాళీ క్రికెట్‌లో తమ రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహించాల్సిందేనని బోర్డు కరాఖండీగా చెప్పింది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో వచ్చిన ఈ కఠిన నిర్ణయం.. అత్యుత్తమ ఆటగాళ్లకు కూడా వర్తించనుంది. టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కోచ్ గౌతమ్ గంభీర్.. రోహిత్ శర్మకు ఒక విషయం స్పష్టం చేశారు. అదేంటంటే, 2027 ఐసీసీ వన్డే వరల్డ్ కప్ జట్టులో స్థానం నిలబెట్టుకోవాలంటే, విజయ్ హజారే ట్రోఫీలో కచ్చితంగా ఆడాల్సిందేనని ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు రోహిత్ శర్మ రాబోయే విజయ్ హజారే ట్రోఫీ సీజన్‌కు ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు తన లభ్యతను ధృవీకరించినట్లు రిపోర్టులు చెబుతున్నాయి. గతంలో బార్డర్-గవాస్కర్ ట్రోఫీకి ముందు, ఇదే పాలసీలో భాగంగా రోహిత్, విరాట్ కోహ్లీ ఇద్దరూ రంజీ ట్రోఫీలో కూడా ఆడాల్సి వచ్చింది. ఈ దేశవాళీ క్రికెట్ పాలసీకి విరాట్ కోహ్లీ కూడా లొంగక తప్పలేదు. ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో ఢిల్లీ తరఫున ఆడటానికి సిద్ధంగా ఉన్నట్లు అధికారికంగా ప్రకటించారు. కోహ్లీ గ్రూప్ దశలోని నాలుగు మ్యాచ్‌ల్లో ఆడనున్నాడు. ఢిల్లీ జట్టు డిసెంబర్ 24 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నీలో తమ మొదటి మ్యాచ్‌ను ఆంధ్రతో అలూర్‌లో ఆడనుంది. దాదాపు 15 ఏళ్ల తర్వాత కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో ఆడటం ఇదే మొదటిసారి కానుంది. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ (రోహిత్), %=జదీ% (కోహ్లీ) కెప్టెన్‌లుగా తరచూ తలపడే ఈ ఇద్దరు దిగ్గజాలు, దాదాపు 15 ఏళ్లలో దేశవాళీ క్రికెట్‌లో ఒకరిపై ఒకరు ఆడలేదు. ఈసారి విజయ్ హజారే ట్రోఫీలో రోహిత్ (ముంబై), కోహ్లీ (ఢిల్లీ) గ్రూపులు వేరుగా ఉన్నప్పటికీ, వారి జట్లు కనుక నాకౌట్ రౌండ్స్‌కు చేరుకుంటే, ఈ ఇద్దరు భారత వెటరన్స్ ఒకరిపై ఒకరు తలపడే అద్భుతమైన అవకాశం ఉంది. ఈ పోరు కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ దేశవాళీ టోర్నమెంట్‌లోకి రోహిత్ శర్మ మరింత బలమైన ఆటగాడిగా తిరిగి వస్తున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు దాదాపు 11 కిలోల బరువు తగ్గి, ఫిట్‌నెస్‌ను గణనీయంగా మెరుగుపరుచుకున్న రోహిత్ మరింత చురుకుగా కనిపిస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు తిరిగి వచ్చిన తర్వాత ఆడిన 4 మ్యాచ్‌ల్లో 86.33 సగటుతో ఏకంగా 259 పరుగులు చేసి, భారత్‌కు అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు.

# మోహిత్ శర్మ క్రికెట్‌కు వీడ్కోలు



టీమిండియా వెటరన్ పేసర్ మోహిత్ శర్మ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు అన్ని ఫార్మాట్స్‌కు అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటిస్తున్నానని తెలిపాడు. బుధవారం ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా 37 ఏళ్ల మోహిత్ శర్మ తన నిర్ణయాన్ని వెల్లడించాడు.'ఈ రోజు నేను అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలుకుతున్నాను. హర్యానాకు ప్రాతినిధ్యం వహించడం నుంచి భారత్ జెర్సీ ధరించి ఐపీఎల్ ఆడేవరకు సాగిన నా ప్రయాణం నాకు దక్కిన వరం.'అని మోహిత్ శర్మ పేర్కొన్నాడు. మోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై తన చివరి ఐపీఎల్ టీమ్ ఢిల్లీ క్యాపిటల్స్ స్పందించింది. 'మీ బ్యాక్-ఆఫ్-ది-హ్యాండ్ స్లోయర్ బంతులతో డెత్ ఓవర్లలో బౌలింగ్‌ను విప్లవాత్మకం చేశారు. గొప్ప కెరీర్‌కు అభినందనలు, మోహిత్ భాయ్' అని ప్రశంసించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో మోహిత్ శర్మ సుదీర్ఘ కాలం ఆడకపోయినప్పటికీ బౌలర్‌గా తనదైన ముద్ర వేసుకున్నాడు. హర్యానాతో దేశవాళీ క్రికెట్ కెరీర్ ప్రారంభించిన మోహిత్ శర్మ.. భారత్‌కు కూడా ప్రాతినిథ్యం వహించాడు. కానీ ఐపీఎల్ 2013లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున మెరుగైన ప్రదర్శన చేయడంతోనే అతనికి గుర్తింపు లభించింది. ముఖ్యంగా డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా అతనికి ప్రత్యేక గుర్తింపు ఉంది. భారత్ తరపున 2013లో జింబాబ్వేతో జరిగిన వన్డే మ్యాచ్‌తో మోహిత్ శర్మ అరంగేట్రం చేశాడు. 2015 వన్డే ప్రపంచకప్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. భారత్ తరపున 26 వన్డేలు ఆడి 31 వికెట్లు, 6 టీ20ల్లో 6 వికెట్లు తీసాడు. 2015లోనే మోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. ఆ తర్వాత అతనికి అవకాశాలు రాలేదు. చివరిసారిగా అతను సౌతాఫ్రికాతో 2015లో వన్డే మ్యాచ్ ఆడాడు. ఐపీఎల్‌లో మోహిత్ శర్మ చెన్నై సూపర్ కింగ్స్ (2013-2015, 2019), పంజాబ్ కింగ్స్ (2016-2018), ఢిల్లీ క్యాపిటల్స్ (2020), గుజరాత్ టైటాన్స్ (2023-2024) తరపున ఆడాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు. ఐపీఎల్‌లో మొత్తం 120 మ్యాచ్‌లు ఆడిన మోహిత్.. 134 వికెట్లు పడగొట్టాడు.

# హార్దిక్ సెల్ఫీ కోసం గ్రౌండ్‌లోకి దూసుకెళ్లిన అభిమాని



టీమ్‌ఇండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీతో క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చాడు. రెండు నెలల విరామం తర్వాత బరిలోకి దిగిన హార్దిక్ వచ్చీ రావడంతోనే అదిరే ఇన్నింగ్స్ ఆడాడు. ఈ టోర్నీలో బరోడాకు ప్రాతినిధ్యం వహిస్తున్న హార్దిక్ 42 బంతుల్లోనే 77లి పరుగులతో అదిరే ఇన్నింగ్స్‌తో సత్తా చాటాడు. దీంతో టీమ్‌ఇండియా ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం వేదికగా మంగళవారం బరోడా- పంజాబ్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లోనే హార్దిక్ కమ్‌బ్యాక్ ఇచ్చాడు. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యాన్ని బరోడా 19.1 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఛేదనలో హార్దిక్ పాండ్య (77లి పరుగులు, 42 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లు) చెలరేగి ఆడాడు. ఛేదనలో ఓపెనర్లు విష్ణు సోలంకి (43 పరుగులు, 21 బంతుల్లో),శాశ్వత్ రావత్ (31పరుగులు, 18 బంతుల్లో) శుభారంభం అందించారు. వన్‌డౌన్ బ్యాటర్ శివాలిక్ వర్మ (47బీ 31 బంతుల్లో) రాణించాడు. మ్యాచ్ జరుగుతుండగా అభిమానులు హార్దిక్ కోసం పలుమార్లు గ్రౌండ్‌లోకి దూసుకెళ్లారు. మ్యాచ్ చూస్తుండగానే సడెన్‌గా వారు, సెక్యూరిటీలను తప్పించుకొని గ్రౌండ్‌లోకి ప్రవేశించారు. వెంటనే సెక్యూరిటీ గార్డులు, పోలీసులు వచ్చి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ గందరగోళంలోనే హార్దిక్ తన అభిమానులకు సెల్ఫీ ఇచ్చాడు. అనంతరం ఆ ఇద్దరిని పోలీసులు బయటకు తీసుకెళ్లారు. అయితే ఈ సెప్టెంబర్‌లో దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా కప్ టోర్నీలో హార్దిక్ గాయపడ్డాడు. దీంతో దాదాపు రెండున్నర నెలలు ఆటకు దూరమయ్యాడు. మళ్లీ ఇవాళే గ్రౌండ్‌లోకి దిగాడు. విరామం తర్వాత రీ ఎంట్రీ ఇచ్చినా, గాయం ప్రభావం కనిపించకుండా హార్దిక్ తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు. అదిరే ఆటతీరుతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఇక ఇదే నెలలో సౌతాఫ్రికాతో జరగనున్న టీ20 సిరీస్‌తో హార్దిక్ టీమ్‌ఇండియాలోకి రానున్నాడు.

## గంభీర్ నాపై ఫుల్ ప్రెజర్

# పెట్టేస్తున్నాడు..

రాయ్‌పూర్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరగనున్న రెండో వన్డే మ్యాచ్‌కు ముందు, భారత యువ బ్యాటర్ తిలక్ వర్మ తన ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర గురించి కీలక విషయాలను పంచుకున్నాడు. ప్రాక్టీస్‌లో గంభీర్ వ్యూహం గౌతమ్ గంభీర్ తనను ప్రాక్టీస్ సెషన్లలో ఉద్దేశపూర్వకంగా ఒత్తిడికి గురిచేస్తారని తిలక్ వర్మ తెలిపాడు. "గౌతమ్ సర్ నాకు ఎప్పుడూ ఆత్మవిశ్వాసాన్ని ఇస్తారు. నా దగ్గర నైపుణ్యం ఉందని, అన్ని ఫార్మాట్లలో రాణించగలనని చెబుతుంటారు. అయితే, మ్యాచ్‌లలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకునేందుకు ఆయన ప్రాక్టీస్ సెషన్లలోనే నాపై ఒత్తిడి తెస్తారు. నా సామర్థ్యంపై నమ్మకం ఉండటంతో ఆయన ఎప్పుడూ నాకు సవాళ్లు విసురుతుంటారు. ఆ మద్దతు నాకు చాలా విలువైనది," అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో కలిసి ఆడటం తన ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుందని తిలక్ వర్మ చెప్పాడు. "రోహిత్ భాయ్, విరాట్ భాయ్ జట్టులో ఉంటే కాన్ఫిడెన్స్ లెవల్స్ పూర్తిగా వేరుగా ఉంటాయి. వారి వద్ద అపారమైన అనుభవం, జ్ఞానం ఉన్నాయి. వారి నుంచి సాధ్యమైనంత ఎక్కువ నేర్చుకోవడానికి ప్రయత్నిస్తాను," అని ఆయన అన్నాడు. ముఖ్యంగా విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్, వికెట్ల మధ్య పరుగెత్తే తీరు గురించి ఆయనతో ఎక్కువగా చర్చిస్తానని తిలక్ తెలిపాడు. విరాట్ కోహ్లీలోని తీవ్రత అద్భుతమని, ఆయనతో కలిసి బ్యాటింగ్ చేయడం, వికెట్ల మధ్య పరుగెత్తడం తనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నాడు. రాంచీలో జరిగిన మొదటి వన్డేలో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ తన 52వ వన్డే సెంచరీతో రికార్డు సృష్టించగా, రోహిత్ శర్మ అర్ధశతకంతో రాణించాడు. బుధవారం రాయ్‌పూర్‌లో జరగనున్న రెండో వన్డేలో గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భారత్ భావిస్తోంది.

# ప్రియాంక చోప్రాకు కల్కిలో ఆఫర్?



ప్రపంచవ్యాప్తంగా స్టార్‌డమ్ సంపాదించిన గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రాకు తెలుగు ప్రేక్షకులలోను ప్రత్యేక గుర్తింపు ఉంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తనదైన ముద్ర వేసుకున్న ఆమె మహేష్ బాబు- ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం వారణాసిలో మందాకిని అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈవెంట్‌లో ప్రియాంక తన లుక్‌తో ఆకట్టుకుంది. అయితే ఒకవైపు వారణాసి చిత్రం చేస్తున్న ప్రియాంక చోప్రా ఇప్పుడు మరో తెలుగు సినిమాకి సైన్ చేసిందని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న కల్కి 2 కోసం ఆమెని సంప్రదించగా దానికి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. కల్కి తొలి పార్ట్‌లో నటించిన దీపికా పదుకొణెళి పలు కారణాల వలన తప్పుకోవడంతో ఆ స్థానంలో ప్రియాంకని తీసుకుంటున్నట్టు టాక్.సీక్వెల్‌లో కమల్ హాసన్ విలన్‌గా కనిపించి తన నటనతో ప్రేక్షకుల మైండ్ బ్లాక్ చేయనున్నాడు. సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి ప్రియాంక ఇందులో నటించనుందని వస్తున్న వార్తలలో నిజం ఎంత ఉందనేది తెలియాల్సి ఉంది. 2000లో మిస్ వరల్డ్‌గా కిరీటాన్ని గెలుచుకున్న ప్రియాంక, తర్వాత హిందీ చిత్రాల్లో వరుస విజయాలు సాధించారు. ఫ్యాషన్ చిత్రంతో జాతీయ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుని దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందారు. ఆ తర్వాత హాలీవుడ్‌లో క్వాంటికో, బేవాచ్, సిటాడెల్ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించారు. రామ్ చరణ్‌తో కలిసి ఆమె నటించిన జంజీర్ రీమేక్‌తో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలయ్యారు. ఆ చిత్రం తెలుగులో తుఫాన్‌గా విడుదలైంది.

# సమంతకు నిడుమోరు గృహంలోకి ఆహ్వానం

## ఎమోషనల్ పోస్ట్ పంచుకున్న రాజ్ సోదరి శీతల్



అగ్ర కథానాయిక సమంత, దర్శకుడు రాజ్ నిడిమోరు జంటకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇక డిసెంబర్ 2న సమంతకు అత్త వారింట్లో గ్రాండ్ వెల్‌కమ్ లభించింది. ఈ మేరకు రాజ్ సోదరి శీతల్ ఈ జంటకు విషెస్ చెబుతూ ఒక ఎమోషనల్ నోట్ పంచుకున్నారు. నిడిమోరు ఫ్యామిలీలోకి సమంతను ఆహ్వానిస్తూ ఎప్పుడూ ఆమెకు అండగా ఉంటానని అన్నారు. ప్రస్తుతం ఈ ఫ్యామిలీ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఆనందంతో మాటలు రావడం లేదు. గొప్ప భక్తుడు ఆర్తితో నిండిన హృదయంతో శివలింగాన్ని ఆలింగనం చేసుకుంటే ఎంత ఆనందంగా ఉంటాడో ఈరోజు నేను అలా ఉన్నాను. ఆనందబాష్పాలతో నా హృదయం ఉప్పొంగుతోంది. నేడు మా కుటుంబం పరిపూర్ణమైంది. సమంత- రాజ్ ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ముందుకుసాగుతుండడం చూసి మాకెంతో గర్వంగా ఉంది. ఒకరిపై ఒకరికి గౌరవం, నిజాయతీతో రెండు హృదయాలు ఒకే మార్గాన్ని ఎంచుకున్నప్పుడు వారి జీవితం ప్రశాంతతో నిండిపోతుంది. మేము వీరికి ఎప్పుడూ అండగా ఉంటాము' అని రాసుకొచ్చారు. ఈషా ఫౌండేషన్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# ఐటమ్ సాంగ్‌లతో పూజ అదుర్స్

## అల్లు అర్జున్-అట్లీ సినిమాలో ఛాన్స్ వచ్చినట్లు ప్రచారం



తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోలందరి సరసన వరుసగా నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూజా హెగ్డే, గత కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆమె నటించిన కొన్ని పెద్ద సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోయినా స్టార్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదు. గ్లామర్, డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ లాంటి అంశాల్లో పూజాతో సరితూగే వారు లేరని చెప్పాలి. అల్లు అర్జున్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్ వంటి అగ్రనటులతో నటించటం ఆమె కెరీర్‌కే ప్రత్యేక గుర్తింపునిచ్చింది వరుస ఫ్లాప్‌ల వల్ల లీడ్ రోల్స్ తగ్గినా, పూజా మాత్రం వెనక్కి తగ్గలేదు. హీరోయిన్‌గా కాకపోయినా, స్పెషల్ సాంగ్స్, స్పెషల్ రోల్స్ చేసుకుంటూ తన స్టార్ ప్రెజెన్స్‌ను కొనసాగించాలని నిర్ణయించుకుంది. 'కూలీ' సినిమాలో 'మౌనిక' సాంగ్ విజయంతో పూజా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె డాన్స్, లుక్స్, గ్లామర్ ఆ పాటను దక్షిణాది వ్యాప్తంగా వైరల్ చేశాయి. ఈ సాంగ్ హిట్ తర్వాత పూజాకు స్పెషల్ సాంగ్ ఆఫర్లు వరుసగా వస్తున్నాయి. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్‌లోని ప్రత్యేక గీతం కోసం పూజా హెగ్డేను ఫైనల్ చేసినట్లు సమాచారం. ఈ సాంగ్ కోసం ఆమెకు రూ.5 కోట్లు పారితోషికం ఆఫర్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఒక ఐటెమ్ సాంగ్‌కి ఇది అరుదైన భారీ రేమ్యునరేషన్. ఇది పూజా మార్కెట్ ఇంకా బలంగానే ఉందని మరోసారి నిరూపిస్తోంది. సినిమా అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం పూజా హాట్ ఫేవరెట్. 2010లో మిస్ ఇండియా పోటీలో రెండోస్థానం సాధించి గ్లామర్ రంగంలోకి అడుగుపెట్టిన పూజా హెగ్డే 2012లో తమిళం 'ముగమూడి' ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. 2014లో వరుణ్ తేజ్ సరసన 'ముకుంద' తో టాలీవుడ్‌కి పరిచయం కాగా, ఆ తర్వాత 'ఒక లైలా కోసం', బాలీవుడ్‌లో 'మొహెంజో దారో' వంటి సినిమాలతో ప్రయాణం కొనసాగించింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలకంటే స్పెషల్ సాంగ్‌లపైనే దృష్టి పెడుతుంది. స్పెషల్ సాంగ్‌లతో తన మార్కెట్‌ను తిరిగి పదిలం చేసుకుంటున్న పూజా, త్వరలోనే మళ్లీ స్టార్ హీరోల సరసన హీరోయిన్‌గా కనిపించే అవకాశాలు బలంగా ఉన్నాయని టాక్.



# కార్తీ...తెలుగులో అన్నగారు వస్తారు

**స్టార్ నటుడు కార్తీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం వా వాతియార్ . తెలుగులో ఈ చిత్రం అన్నగారు వస్తారు అనే పేరుతో విడుదల కాబోతుంది. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కృతి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జిఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కెఇ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజాగా విడుదల తేదీని ప్రకటించింది చిత్రబృందం. ఈ సినిమాను డిసెంబర్ 12న తమిళంతో పాటు తెలుగులో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో కార్తీ పోలీస్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు కార్తీ సర్ధార్ 2ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు.**





# ఐఎండీబీ 2025 పాప్యులర్ స్టార్స్

## : జాబితాలో టాలీవుడ్‌కు నిరాశ.. టాప్‌లో బాలీవుడ్ కుర్రాళ్లు!




సినిమా రేటింగ్స్, రివ్యూలకు అత్యంత ప్రామాణిక వేదికగా భావించే ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ (ఐఎండీబీ) ఈ ఏడాదికి గాను మోస్ట్ పాప్యులర్ భారతీయ తారల జాబితాను విడుదల చేసింది. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా విడుదలైన ఈ లిస్ట్ సినీ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే, ఈ జాబితాలో తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఒక్క నటుడికి కూడా స్థానం లభించకపోవడం గమనార్హం.ఐఎండీబీ విడుదల చేసిన వివరాల ప్రకారం ఈ ఏడాది పాప్యులర్ స్టార్స్ జాబితాలో 'సైయారా' సినిమాతో విజయం అందుకున్న బాలీవుడ్ యువ నటులు అహన్ పాండే, అనిత్ పడ్డా వరుసగా తొలి రెండు స్థానాల్లో నిలిచారు. 'కూలీ' చిత్రంలో ప్రత్యేక పాత్రలో కనిపించిన అగ్ర నటుడు ఆమిర్ ఖాన్ మూడో స్థానాన్ని దక్కించుకున్నారు. 'హోమ్ బౌండ్' సినిమాతో మెప్పించిన ఇషాన్ ఖట్టర్ నాలుగో స్థానంలో, 'బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' ఫేమ్ లక్ష్య ఐదో స్థానంలో నిలిచారు. ఇక దక్షిణాది నుంచి రష్మిక మందన్న ఆరో స్థానంలో నిలవగా, 'లోక' చిత్రంతో ఆకట్టుకున్న కళ్యాణి ప్రియదర్శన్ ఏడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. 'ధడక్' సినిమా నటనకు గాను తృప్తి డిమ్రీ ఎనిమిదో స్థానం, రుక్మిణి వసంత్ తొమ్మిదో స్థానం, కన్నడ నటుడు రిషబ్ శెట్టి పదో స్థానంలో నిలిచారు.




# దురంధర్ మూవీపై సద్దుమణిగిన వివాదం

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ హీరోగా రాబోతున్న తాజా చిత్రం 'ధురంధర్' పై తలెత్తిన వివాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సినిమా కథకు, అమరుడైన మేజర్ మోహిత్ శర్మ జీవితానికి ఎటువంటి సంబంధం లేదని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ స్పష్టం చేసింది. మేజర్ మోహిత్ శర్మ జీవిత చరిత్ర ఆధారంగా తమ అనుమతి లేకుండా ఈ సినిమాను తెరకెక్కించారంటూ ఆయన తల్లిదండ్రులు కొద్ది రోజుల క్రితం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మీడియాతో పాటు, సోషల్ మీడియాలోనూ ఈ సినిమా మేజర్ మోహిత్ శర్మ జీవితాధారంగానే తెరకెక్కిందన్న చర్చ జరిగిందని, దీనిపై చిత్ర బృందం తమను సంప్రదించడం గానీ, స్పందించడం గానీ చేయలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కారణంగా, సినిమాను తమకు ప్రత్యేకంగా చూపించాలని, అప్పటివరకు విడుదలను నిలిపివేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. దీంతో ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ సినిమాను పునః పరిశీలించింది.పునః పరిశీలన అనంతరం 'ధురంధర్' చిత్రం కేవలం ఒక కాల్పనిక కథ అని, ఇది మేజర్ మోహిత్ శర్మ జీవితాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించబడలేదని కోర్టుకు నివేదించింది. దీంతో ఈ సినిమాపై ఉన్న వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినట్లు అయింది.